సూర్య
18వ వసంతంలోకి
www.suryaa.com
నల్గొండ-యాదాద్రి-సూర్యాపేట
శనివారం 01, మార్చి 2025 పేజీలు - 8



# క్రెడిట్ కార్డ్ స్కామ్

## మీ క్రెడిట్ కార్డ్ పరిమితిని పెంచుతాం అంటూ కాల్ చేసే సైబర్ మోసగాళ్ళతో జాగ్రత్త : జిల్లా ఎస్పి శరత్ చంద్ర పవార్

నల్గొండ జిల్లా బ్యూరో

మీ క్రెడిట్ కార్డ్ పరిమితిని పెంచడానికి మీకు ఫోన్ కాల్ ద్వారా లేదా ఎస్ఎంఎస్ వస్తున్నట్లయితే, అది సైబర్ మోసగాళ్ళ పని అయ్యి ఉంటుదని వారి పట్ల జాగ్రత్తగా ఉండలని జిల్లా ఎస్పీ ఒక ప్రకటనలో తెలిపారు. క్రెడిట్ కార్డ్ పరిమితిని పెంచే ఆఫర్‌తో సైబర్ మోసగాళ్ళు బ్యాంక్ ఉద్యోగిగా నటిస్తూ మాట్లాడి మిమ్మలను నమ్మించి సివివి, ఓటిపి ఇతర వివరాల వంటి తెలుసుకొని క్రెడిట్ కార్డ్ హెూల్డర్ యొక్క సున్నితమైన డేటాను పొంది మీ క్రెడిట్ కార్డులో ఉన్న లిమిట్ ను ఖాళీ చేస్తారని అన్నారు. అటువంటి కాల్స్ వస్తే నమ్మకండి, ముఖ్యంగా మీ కార్డు సివివి నంబరు ఓటిపి వంటి వివరాలను ఎవ్వరికీ చెప్పవద్దని తెలిపారు. ఏలాంటి సంఘటనలు జరిగిన వెంటనే సైబర్ క్రైమ్‌ని www.cybercrime.gov.in నందు లేదా 1930 టోల్ ఫ్రీ నంబరుకు కాల్ చేసి రిపోర్ట్ చేయగలరు.

# వజ్ర తేజ మిల్ బియ్యం ఫీల్ పిన్స్ దేశానికి ఎగుమతి

## బియ్యాన్ని పరిశీలించిన అడిషనల్ కలెక్టర్



హాలియా, మేజర్‌న్యూస్ : తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఒప్పందంలో భాగంగా ఫీల్ పిన్స్ దేశానికి నల్గొండ జిల్లా హాలియాలోని వజ్రతేజ రైస్ క్లస్టర్ ప్రైవేట్ లిమిటెడ్ నుండి బియ్యం ఎగుమతి చేస్తున్నట్లు జిల్లా అడిషనల్ కలెక్టర్ జె.శ్రీనివాస్ తెలిపారు. శుక్రవారం ఫీల్ పిన్స్ దేశానికి ఎగుమతి చేస్తున్న బియ్యాన్ని అధికారులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 5 శాతం బ్రోకెన్ తో బియ్యాన్ని ఫీల్ పిన్స్ దేశానికి ఒప్పందంలో భాగంగా ఆధునిక టెక్నాలజీ కలిగిన వజ్ర తేజ మిల్లును నుంచి ఎగుమతి చేస్తున్నామని 2023- 24 సంవత్సరంలో రబీ కింద మిల్లర్లకు 80,769 మెట్రిక్ టన్నుల దాన్యాన్ని అందజేశామని అందులో భాగంగా 1906 ఏసీకే ల సీఎంఆర్ బియ్యాన్ని డెలివరీ చేయాల్సి ఉండగా ఇప్పటివరకు 1594 ఏసీకే ల బియ్యాన్ని డెలివరీ చేశారని ఇంకా 312 ఏసీకెల బియ్యాన్ని జిల్లాలోని మిల్లర్లు డెలివరీ చేయాల్సి ఉందని మార్చి 17వ తేదీ లోపు అట్టి బియ్యాన్ని డెలివరీ చేయాలని లేనట్లయితే అట్టి మిల్లర్లపై చర్యలు తప్పన్నారు. అదేవిధంగా 2024 -25 ఖరీఫ్ బియ్యం డెలివరీ కూడా వేగవంతం చేయాలని సూచించారు. వారి వెంట డిసిఎస్ఓ వెంకటేశ్వర్లు, డిఎం హరీష్, రైస్ మిల్లర్స్ జిల్లా గౌరవాధ్యక్షులు చిట్టిపోలు యాదగిరి, డిటి ముక్తార్ తదితరులు ఉన్నారు.

# కొనసాగుతున్న మహాశివరాత్రి జాతర ఉత్సవాలు

## – కన్నుల పండుగగా స్వామివారి రథోత్సవము

వివరాలు 8లో

### నార్కట్‌పల్లి మండలం, అక్కనపల్లి

# ప్రాథమిక వైద్య ఆరోగ్య కేంద్రాన్ని కలెక్టర్ ఆకస్మిక తనిఖీ

## - ముందస్తు అనుమతి లేకుండా విధులకు గైర్హాజరైన మెడికల్ అధికారి డాక్టర్ వరూధినికి షోకాజ్ నోటీస్ జారీ





నల్గొండ జిల్లా బ్యూరో

అనుమతి లేకుండా విధులకు గైర్ హాజరైతే చర్యలు తప్పవు. మరోసారి హెచ్చరించిన జిల్లా కలెక్టర్. నల్గొండ జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి శుక్రవారం నార్కెట్ పల్లి మండలం, అక్కనపల్లి ప్రాథమిక వైద్య ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. ప్రాథమిక వైద్య ఆరోగ్య కేంద్రం సిబ్బంది హాజరు రిజిస్టర్ ను,మందుల స్టాక్ రిజిస్టర్ ను తనిఖీ చేశారు. తనిఖీ సందర్భంగా ప్రాథమిక వైద్య ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ వరూధిని ఎలాంటి ముందస్తు అనుమతి లేకుండా, సెలవు పెట్టకుండా విధులకు గైర్హాజరైనట్లు సిబ్బంది ద్వారా ఆమె నిర్ధారించుకున్నారు. ముందస్తు అనుమతి లేకుండా ఎవరు విధులకు గైర్ హాజరు కావద్దని జిల్లా యంత్రాంగం పదేపదే అధికారులు, సిబ్బందికి తెలియజేస్తున్నప్పటికీ డాక్టర్ వరూధిని ఉన్నతాధికారుల అనుమతి లేకుండా, ముందస్తు సమాచారం లేకుండా,ఎలాంటి సెలవు పెట్టకుండా విదులకు గైర్హాజరు కావడం ఆమెకు విధుల పట్ల ఉన్న నిర్లక్ష్యాన్ని స్పష్టంగా తెలియజేస్తున్నదని, అందువల్ల ఆమెపై క్రమశిక్షణ చర్యలు ఎందుకు తీసుకోకూడదో రెండు రోజుల్లో వివరణ ఇవ్వాలని కోరుతూ జిల్లా కలెక్టర్ డాక్టర్ వరూధినికి షోకాజ్ నోటీసు జారీ చేశారు. పిహెచ్‌సి సిబ్బందితో కలెక్టర్ మాట్లాడుతూ గర్భిణీ స్త్రీలు, చిన్నపిల్లలు, వృద్ధులు, తదితరులకు ప్రాథమిక వైద్య ఆరోగ్య కేంద్రాల ద్వారా మెరుగైన వైద్య సేవలు అందించాలని ఆదేశించారు. మందుల స్టాక్ రిజిస్టర్ను తనిఖీ సందర్భంగా ఎలాంటి మందులు ఇస్తున్నారని చికిత్స ఎలా చేస్తున్నారని స్టాఫ్ నర్స్, తదితరుల ద్వారా అడిగి తెలుసుకున్నారు. ప్రత్యేకంగా గర్భిణీ స్త్రీలకు అందిస్తున్న చికిత్స, వారి పట్ల తీసుకుంటున్న జాగ్రత్తలు, అలాగే చిన్న పిల్లలకు ఇచ్చే టీకాలు, తదితర వివరాలను అడిగారు. ప్రాథమిక వైద్య ఆరోగ్య కేంద్రం ద్వారా మంచి సేవలు అందించాలని, అందరిని జాగ్రత్తగా చూసుకోవాలని సూచించారు. సమస్యాత్మక కేసులు వచ్చినట్లయితే నల్గొండ జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ ప్రధానాస్పత్రికి పంపించాలని సూచించారు. అనంతరం జిల్లా కలెక్టర్ ఇదే మండలం చిన్న నారాయణపురంలో ఉన్న తెలంగాణ సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ కళాశాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. కళాశాల హాస్టల్ కిచెన్‌ను, స్టోర్‌ను, అలాగే వంట సరుకులు, కూరగాయలు, పప్పు దినుసులు అన్నిటిని పరిశీలించారు. వంటగది శుభ్రంగా లేకపోవడంపై ప్రిన్సిపల్ పై ఆగ్రహం వ్యక్తం చేశారు. మరోసారి వంటగది అపరిశుభ్రంగా ఉన్నట్లయితే చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. అనంతరం విద్యార్థులతో కలెక్టర్ ముఖాముఖి మాట్లాడి ప్రశ్న, జవాబుల ద్వారా విద్య సామర్థ్యాలను పరిశీలించారు. విద్యార్థినిలకు చాక్లెట్లను పంపిణీ చేశారు. కాగా తమ కళాశాల హాస్టల్‌కు పక్కా భవనాన్ని మంజూరు చేయాలని ప్రిన్సిపల్, సిబ్బంది జిల్లా కలెక్టర్ విజ్ఞప్తి చేయగా పరిశీలిస్తామని జిల్లా కలెక్టర్ తెలిపారు. జిల్లా కలెక్టర్ వెంకట్ నార్కెట్‌పల్లి తహసిల్దార్ వెంకటేశ్వరరావు ఉన్నారు.

# కోదాడ డివిజన్ పరిధిలో త్రాగునీటి సరఫరాకు ఇబ్బందులు రాకుండా చర్యలు తీసుకోవాలి

- ప్రతి ఇంటికి నాణ్య మైన త్రాగునీరు అందించాలి
- రానున్న వేసవికి ముందస్తు ప్రణాళిక సిద్ధం చేయాలి
- ఉపాధి హామీలో లేబర్ మొబిలైజేషన్ ఎక్కువ ఉండెల చర్యలు తీసుకోవాలి
- ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణంలో రాష్ట్రంలో జిల్లాను ప్రథమ స్థానంలో నిలపాలి
- జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్



కోదాడ, మేజర్‌న్యూస్ : రానున్న వేసవి కాలాన్ని దృష్టిలో పెట్టుకొని కోదాడ డివిజన్లో ఏ ఒక్క ఇంటికి తాగునీటి సరఫరాకు అంతరాయం తలెత్తకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని, అందుకోసం ప్రణాళికలు సిద్ధం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవర్ సూచించారు. శుక్రవారం కోదాడ రెవెన్యూ డివిజనల్ కార్యాలయంలో కోదాడ డివిజన్లో మంచినీటి సరఫరా పరిస్థితిపై ఎంపీడీవోలు, ఎంపీఓవోలు, మున్సిపల్ కమిషనర్, రూరల్ వాటర్ సప్లై విభాగం ఈఈ, డిఇలు, పంచాయతీ మిగతా 3లో

# ఎండిన పంటకు నష్టపరిహారాన్ని ఇవ్వాలని తాహసిల్దార్‌కు వినతి

### ఎమ్మార్వో కార్యాలయం వద్ద రైతులు ధర్నా







వలిగొండ, మేజర్‌న్యూస్ : నష్టపోయిన రైతులను ప్రభుత్వం ఆదుకోవాలి తెలంగాణ రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి మాటూరి బాలరాజు డిమాండ్ చేశారు. శుక్రవారం తహసిల్దార్ కార్యాలయం వద్ద ధర్నా నిర్వహించి స్థానిక ఎమ్మార్వో శ్రీనివాస్ రెడ్డికి వినతి పత్రం దయచేసి ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భూగర్భ జలాలు అడుగంటిపోయి పంట నష్టపోయిన రైతులను ప్రభుత్వం ఆదుకోవాలని, ప్రతి ఎకరాకు 25 వేల రూపాయల నష్టపరిహారం అందించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు వరి సాగుచేసిన రైతులు ప్రైవేట్ వడ్డీలకు అప్పులు చేసి పంటలు వేశారని తెలిపారు. రైతు సంఘం ఆధ్వర్యంలో మండలంలోని సుంకిశాల, పులిగిల్ల గోలిగూడెం, కంచనపల్లి చిత్తాపురం, పహిల్వాన్‌పురం, పల్లెవంపు, టేకుల సోమవారం గ్రామాలలో సర్వే నిర్వహించి పంటలను పరిశీలన చేయడం జరిగిందని తెలిపారు పొట్ట దశలో ఉన్న పంట చేలు నీరు లేక ఎండిపోవడంతో పశువుల మేతకు కోసి వేస్తున్నారని పంటలు పోయే అప్పులు తీరే మార్గం లేక దిక్కుతోచని స్థితిలో రైతాంగం ఆందోళన చెందుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. వెంటనే ప్రభుత్వం గ్రామాల వారీగా, పంటల వారీగా ,రైతుల పొలాల పంట నష్టం అంచనా వేసి సర్వే రిపోర్టుని ప్రభుత్వానికి అందించాలని అధికారులను కోరారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా సహాయ కార్యదర్శి సిర్పంగి స్వామి, రైతు సంఘం మండల కార్యదర్శి కందడి సత్తిరెడ్డి, జిల్లా నాయకులు చీర్క శ్రీశైలం రెడ్డి, మండల ఉపాధ్యక్షులు వాకిటి వెంకటరెడ్డి, మండల నాయకులు కొండే కిష్టయ్య, మంగ బాలయ్య, బందారపు ధనంజయ, రైతులు మల్లారెడ్డి, సత్తిరెడ్డి, మొగిలిపాక ఎల్లస్వామి, పోలేపల్లి ఉప్పలయ్య, కందుల మత్స్యగిరి, దంతూరి నరసింహ, చేగురి ఐలయ్యతో పాటు పలు గ్రామాల రైతులు పాల్గొన్నారు.

## దేవాలయ నూతన చైర్మన్‌గా కోటయ్యగౌడ్



గరిడేపల్లి, మేజర్‌న్యూస్ ః మండల పరిధిలోని కల్మచెర్వు గ్రామంలో గౌడ సంఘం సమక్షంలో సభ్యుల కోరిక మేరకు శ్రీ కంఠమహేశ్వరస్వామి దేవాలయ నూతన చైర్మన్‌గా అనంతు కోటయ్య గౌడ్‌ను శుక్రవారం ఎన్నుకోవం జరిగింది. కార్యక్రమంలో కోటయ్య, నరేష్, గౌడ సంఘం సభ్యులు పాల్గొన్నారు.

# స్థానిక ఎమ్మెల్యే గ్రామాలలో పర్యటించాలి

### నీరు లేక ఎండిపోయిన వరి పంటకు ఎకరానికి 25 వేల రూపాయలు నష్టపరిహారం ఇవ్వాలి

### సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు ఎండి జహంగీర్



వలిగొండ, మేజర్‌న్యూస్ : నీరు లేక పంట ఎండిపోయిన రైతులందరికీ పరిహారం అందించేందుకు ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకొచ్చేందుకు స్థానిక ఎమ్మెల్యే గ్రామాల్లో పర్యటించి అధికారులతో సర్వే నిర్వహించాలని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు ఎండీ జహంగీర్ డిమాండ్ చేశారు. శుక్రవారం మండల పరిధిలోని టేకులసోమారం, పహిల్వాన్ పురం, పల్లెవంపు గ్రామాల్లో సిపిఎం మండల కమిటీ ఆధ్వర్యంలో నీరు లేక ఎండిపోయిన వరి పంటలను పరిశీలించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ యాసంగి రభి సీజన్‌లో ఆరుకాలం కష్టపడి రైతులు వరి ధాన్యాన్ని వేసుకోవడం జరిగింది పంట చేతికి వచ్చే సమయానికి భూగర్భ జలాలు అందక బోరు మోటార్లు పనిచేయక సుమారు 600 ఎకరాలకు పైగా వరి పంట ఎండిపోవడం జరిగింది. అనేక మంది రైతులు వరి ధాన్యం చేతికి వస్తే అప్పులు తీర్చుకొని, కుటుంబ అవసరాలు కొద్దో గొప్పో తీరుతాయని ఆశపడి వరి ధాన్యం వేశారు. భూగర్భ జలాలు అందకపోవడంతో వేసినటువంటి వరి ధాన్యం ఎండిపోయి రైతుల ఆశలు ఆవిరి అయ్యే పరిస్థితి దాపురించిందని వారు అన్నారు. అనేక మంది రైతులు బోరు మోటార్ల మీద ఆధారపడి వరి ధాన్యాన్ని వేయడం జరిగింది. ఇప్పుడు వేసిన వరి పంట ఎండిపోవడంతో రైతుల పరిస్థితి దయనీయంగా మారిందని వారు ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వ అధికారులు కనీసం గ్రామాలలో పర్యటనలు చేయకుండా ఎండిపోయిన పంటలను అంచనా వేయకుండా మొద్దు నిద్రలో ఉన్నారని వారు అన్నారు. ఇది ఇలాగే కొనసాగితే మార్చి చివరి నెల వరకు జిల్లావ్యాప్తంగా పంటలు ఎండిపోయి రైతులు ఇబ్బంది పడే పరిస్థితి వస్తుందని వారు అన్నారు. ఎండిపోయిన పంటలకు రాష్ట్ర ప్రభుత్వం నివేదికలు జిల్లా కలెక్టర్లతో తెప్పించుకొని ఎకరాకు 25వేల రూపాయలు నష్టపరిహారం చెల్లించాలని వారు డిమాండ్ చేశారు. స్థానిక ఎమ్మెల్యే వెంటనే గ్రామాల్లో పర్యటించి రైతుల సమస్యలను అటు ప్రభుత్వం, అధికారులకు మంత్రులు ముఖ్యమంత్రిపై ఒత్తిడి తేవాలని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు మాటూరు బాలరాజు, మండల కార్యదర్శి సిర్పంగి స్వామి, జిల్లా కమిటీ సభ్యులు విప్లవం వెంకట్,మండల కమిటీ సభ్యులు చీరక శ్రీశైలం రెడ్డి, నాయకులు చేగురి నగేష్, రేపాక ముత్యాలు, బంధారపు ధనంజయ, మల్లారెడ్డి, రామచంద్రారెడ్డి, దంతూరి నరసింహ, రామ హరి, తదితరులు పాల్గొన్నారు.

### శ్రీ భక్త మార్కండేయ స్వామి బ్రహ్మోత్సవాల సందర్భంగా

## రేపాల శ్రీను ఆధ్వర్యంలో రాష్ట్రస్థాయి కబడ్డీ పోటీలు



గుర్రంపోడ్, మేజర్‌న్యూస్ : గుర్రంపోడ్ మండలం మోసంగి కొత్తలాపురం నడ్డివారి గూడెం ఉమ్మడి గ్రామపంచాయతీలో శ్రీ భక్త మార్కండేయ స్వామి బ్రహ్మోత్సవాలు ఆలయ కమిటీ చైర్మన్, రేపాల శ్రీనివాస్ ఆధ్వర్యంలోఘనంగా నిర్వహించారు. శ్రీ భక్త మార్కండేయ జాతర సందర్భంగా ఉమ్మడి రాష్ట్ర స్థాయి కబడ్డీ పోటీలు కబడ్డీ అసోసియేషన్ నలగొండ జిల్లా సెక్రటరీ కర్తయ్య ఆధ్వర్యంలో కబడ్డీ పోటీలలో 9 జట్లు పాల్గొనగా, మొదటి బహుమతి విజయనగరం జట్టు, 50000, రూపాయలు, రెండో బహుమతి నల్లగొండ జట్టు,40000 రూపాయలు, లు మూడవ బహుమతి రంగారెడ్డి జట్టు, 30000 రూపాయలు నాలుగవ బహుమతి చిత్తూరు జట్టు, 20000 రూపాయలు గెలుచుకున్నాయి. గెలుపొందిన జట్లకు బహుమతులు బహుమతిదాతలు అందజేశారు. కబడ్డీ టోర్నమెంట్ కు సహకరించిన దాతలు, గడ్డం హనుమాన్ రెడ్డి, బొల్లి గొర్ల వెంకటేశ్వర్లు, నడ్డి శంకర్, కస్తూరి నరేందర్, ముదిరాజ్ సంఘం సభ్యులు, పాకాల కోటేష్, పిల్లి శీను, పిల్లి రాంబాబు, పేర్ల చిరంజీవి, కాటసాని మధు, ఆడెపు కుమార్, గొర్ల కాపరుల సంఘం సభ్యులు మోసంగి, నిరసన మెట్ల బాలు, ఆవుల ఎంకన్న, పిల్లి రాంబాబు కేటీఆర్ యువసేన సభ్యులు, ఈ కార్యక్రమంలో గార్లపాటి శేఖర్, మండాది బిక్షం, ప్రవీణ్ కుమార్, శివ సందీప్ పవన్ కళ్యాణ్ తదితరులు పాల్గొన్నారు.

### 30 సంవత్సరాలుగా

## ఆర్టీసీలో సత్యనారాయణ సేవలు అభినందనీయం



కోదాడ, మేజర్‌న్యూస్ : రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ ఆర్టీసీలో గత 30 సంవత్సరాలుగా పత్తిపాక సత్యనారాయణ నిజాయితీగా అంకిత భావంతో విధులు నిర్వర్తించారని డిపో మేనేజర్ సుబ్రహ్మణ్యరావుతో పాటు పలువురు సంఘ నేతలు ఉద్యోగులు తెలిపారు. శుక్రవారం విద్యాధరపురం బస్ డిపోలో ఉద్యోగ విరమణ పొందిన పత్తిపాక సత్యనారాయణ, లక్ష్మీ దంపతులకు ఏర్పాటు చేసిన అభినందన సన్మాన కార్యక్రమంలో వారిని ఘనంగా సన్మానించి మాట్లాడారు. 30 సంవత్సరాల క్రితం అత్యంత క్లిష్టమైన పరిస్థితుల్లో సత్యనారాయణ మెకానిక్‌గా ఉద్యోగ బాధ్యతలు నిర్వర్తించారని, ఏ రోజు కూడా విధులకు హాజరు కాకుండా ఉండేవారు కాదని తోటి ఉద్యోగస్తులకు ఆదర్శంగా ఉండేవారు అని ఆయన సేవలను కొనియాడారు. అనంతరం కుటుంబ సభ్యులు, బంధువులు ఆయనను శాలువతో సన్మానించి ఉద్యోగ విరమణ అనంతరం శేష జీవితం సంతోషంగా గడపాలని ఆకాంక్షించారు.

***రూట్ :*** బైపాస్ రోడ్డు నుండి పెద్దగాడియారం సెంటర్, సిపిఎం ఆఫీస్ వరకు సీపీఎం ఆఫీస్ లో 11.30 కి పత్రికా మీడియా వేలేకరులతో జూతీవంం ఎవవ్% ఉంటుందన్నారు అదేవిధంగా కోటిరెడ్డి ఫంక్షన్ హాల్‌లో విస్తృత సమావేశం ఉంటుందని తెలిపారు. సిపిఎం జాతీయ మహాసభాల ముసయిదా తీర్మానం, రాజకీయ తీర్మణం పైన చర్చ ఉంటుంది. ముఖ్య అతిధి జాన్ వేస్లీ, సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు జులకంటి రంగారెడ్డి, జిల్లా కార్యదర్శి తుమ్మల వీరరెడ్డి పాల్గొంటారు.

## నల్లగొండ రూరల్, రంజాన్ వేడుకలు

### రంజాన్ వేడుకలు ప్రశాంత వాతావరణంలో

జరుపుకోవాలని నల్గొండ డి.ఎస్.పి శివరాంరెడ్డి కోరారు జిల్లా ఎస్పీ శరత్చంద్ర పవర్ ఆదేశాల మేరకు శుక్రవారం స్థానిక వన్ టౌన్ పోలీస్ స్టేషన్ లో శాంతి సంఘం సభ్యులతో సమావేశం ఏర్పాటు చేశారు ఈ సందర్భంగా డిఎస్పీ మాట్లాడుతూ ముస్లింలందరూ రంజాన్ మాస ఉపవాస దీక్షలను ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా శాంతియుత వాతావరణంలో జరుపుకోవాలని ఏ రకమైన సమావేశాలు కానీ సామూహిక ప్రార్ధనలు గాని ఏర్పాట్లకు ముందస్తుగా పోలీస్ వారి నుండి అనుమతులు తీసుకోవాలని దీని ద్వారా బందోబస్తు నిర్వహించేందుకు వ్యసులుబాటు ఉంటుందన్నారు ఈ సమావేశంలో కమిటీ సభ్యులు ముస్లిం మత పెద్దలు మాట్లాడుతూ పోలీసు వారికి ఎల్లప్పుడూ తమ సహకారం ఉంటుందని పోలీస్ వారి సూచనలను తప్పకుండా పాటిస్తామని తెలియజేశారు అనంతరం నల్గొండ వన్ టౌన్ ఇన్స్పెక్టర్ ఏమి రెడ్డి రాజశేఖర్ రెడ్డి మాట్లాడుతూ రానున్న రంజాన్ మాసం ముస్లిం సోదరులకు ఎంతో పవిత్రమైనదని అందువలన ప్రశాంతమైన వాతావరణంలో జరుపుకోవాలని ఎటువంటి అసాంఘిక కార్యక్రమాలు జరుగుతున్నట్లు సమాచారం తెలిసిన పోలీసువారికి సమాచారం ఇవ్వాలని కోరారు సమావేశంలో పాల్గొన్న వారికి సీసీ కెమెరాలు ప్రాముఖ్యతను నేరస్తులను గుర్తించడంలో సీసీ కెమెరాల ప్రాముఖ్యతను తెలియజేశారు ఈ సమావేశంలో ట్రాఫిక్ సిఐ రాజు ఎస్సైలు శంకర్ సందీప్ రెడ్డి సైదులు ముస్లిం మత పెద్దలు శాంతి కమిటీ సభ్యులు నల్గొండ పట్టణ మాజీ కౌన్సిలర్లు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# ఘనంగా సంత్‌సేవాలాల్ మహారాజ్ జయంతి



నేరేడుచర్ల, మేజర్‌న్యూస్ : మున్సిపాలిటి పరిధిలో శ్రీసంత్ సేవాలాల్ మహారాజ్ 286వ జయంతిని శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గిరిజనులు సంత్‌సేవాలాల్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించి మహారాజ్ సేవలను కొనియాడారు. మండల పరిధిలోని పులగంబండ తండా రోడ్డు నుండి నేరేడుచర్ల పట్టణంలో భారీగా ర్యాలీ నిర్వహించారు. గిరిజన మహిళలు ఆటపాటలు, నృత్యాలను చేశారు. అనంతరం అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్ర మంలో ఎస్ఐ రవీందర్ నాయక్,మండల ఎస్టీ సెల్ అధ్యక్షులు పాండు నాయక్, కిరణ్ నాయక్, సైదానాయక్,శ్రీనివాస్ నాయక్, కోటినాయక్, రవీందర్‌నాయక్, నరేందర్‌నాయక్, మంగ్యా,అంజి,శ్రీధర్,భాస్కర్, సైదానాయక్ పాల్గొన్నారు.

# ఇబ్బందులు రాకుండా చర్యలు తీసుకోవాలి

*(మొదటిపేజీ తరువాయి)*

సెక్రటరీలు సంబంధిత శాఖల అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ వేసవికాలంలో ప్రజలకు తాగునీటి కొరత లేకుండా ప్రత్యేక కార్యాచరణ రూపొందించాలన్నారు. మిషన్ భగీరథ ద్వారా తాగునీటి సరఫరాను నిరంతరం కొనసాగించేందుకు చర్యలు తీసుకోవాలని, అత్యవసర పరిస్థితిలో నీటి సరఫరా కోసం ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేయాలన్నారు. కోదాడ డివిజన్లోని మండల, గ్రామాలవారిగా నీటి సరఫరా కొరకు పైపులైన్ల లీకేజీలు, మరమ్మత్తులు, సరఫరా సమస్యల పై వివరాలు అడిగి తెలుసుకున్నారు. మండలాలలో అలాగే మున్సిపాలిటీలలో బోర్ల పనితీరును పరిశీలించాలని, తప్పనిసరిగా క్లోరినేషన్ చేసిన తర్వాతనే నీటి సరఫరా జరపాలని తెలిపారు. ప్రతి మండలంలోని నీటి నిల్వలను, గ్రామాల వారీగా ట్యాంకులు యొక్క కెపాసిటీని అందుతున్న సరఫరాను కలెక్టర్ పంచాయతి సెక్రటరీలను అడిగి తెలుసుకున్నారు. ఆర్‌డబ్ల్యూఎస్ ద్వారా వాటర్ సప్లై అన్ని గ్రామాలకు, కోదాడ మున్సిపాలిటీకి అందాలని, నీటి పంపిణీ ఓచ్చార్స్ ద్వారా జరగాలి అని, సరఫరాలో ఎక్కడ లోపం లేకుండా చివరి ఇంటి వరకు నిరందించేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు. అవసరమైతే లోకల్ సోర్స్ ద్వారా త్రాగునీరు అందించే విధంగా ప్రణాళికలు సిద్ధం చేసుకోవాలన్నారు. గ్రామాలలోని బోర్లను కూడా పరిశీలించి, వాటి నీటిని క్వాలిటీ చెక్ చేయాలని అధికారులకు కలెక్టర్ సూచించారు. ఉపాధి హామీలో లేబర్ మొబిలైజేషన్ కోదాడ డివిజన్ లోచాలా తక్కువగా ఉందని, అన్ని గ్రామాలలో సుమారు 100 మంది కూలీలు పనులు చేసే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. పంచాయతీ సెక్రటరీలు గ్రామంలో జరిగే అన్ని పనులపై అవగాహన కలిగి ఉండాలన్నారు. అన్ని పంచాయతీలలో గల బోర్వెల్స్ వద్ద నీటిని వృధా కాకుండా, బోర్ వెల్స్ వద్ద రీఛార్జి స్ట్రక్చర్స్ ని ఏర్పాటు చేయాలని కలెక్టర్ సూచించారు. నర్సరీలలో జర్మినేషన్ సరిగా కనిపించడం లేదని, చలవ పందిళ్లను ఏర్పాటు చేయాలని కలెక్టర్ సూచించారు. ఎంజీఎన్‌ఆర్జీఎస్ కింద చేపట్టిన సిసి రోడ్లు చేసేవారితో త్వరగా పూర్తి చేయించాలని తెలిపారు. ప్రజలకు సేవ చేయడం గొప్ప భాగ్యంగా భావించి పనిచేయాలని, ఉద్యోగులు తమ విధుల పట్ల నిర్లక్ష్యం ఇస్తే చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ప్రభుత్వ నిబంధనల ప్రకారం ఇందిరమ్మ ఇల్లు నిర్మాణాలు చేపట్టాలని, ప్రభుత్వ పథకాలు అర్హులైన వారికి మాత్రమే అందాలని, రాష్ట్రస్థాయిలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణంలో సూర్యాపేట జిల్లా ముందుండాలని కలెక్టర్ తెలిపారు. మండలాలలో మోడల్ హౌస్‌లో నిర్మాణం జరుగుతున్న వాటిని ఒకసారి అందరూ తప్పక పరిశీలించాలని కలెక్టర్ తెలిపారు. విధి నిర్వహణ ఎంత ముఖ్యమో, కుటుంబ బాధ్యత కూడా అంతే ముఖ్యమని, ఉద్యోగులందరూ తప్పక హెల్మెట్ వాడాలని, సీటు బెల్టు పెట్టుకోవాలని కలెక్టర్ సూచించారు. ఈ కార్యక్రమంలో జడ్పి సీఈవో వివి అప్పారావు, ఆర్డీవో సూర్యనారాయణ, మిషన్ భగీరథ ఇంట్రా, గ్రిడ్ అధికారులు శ్రీనివాస్, అరుణాకర్ రెడ్డి, డిపిఓ నారాయణరెడ్డి, డిఎల్పిఓ యాదయ్య, తాసిల్దార్ వాజిద్,కోదాడ మున్సిపాలిటీ కమిషనర్ రమాదేవి, ఎంపీడీవోలు, ఎంపిఓలు, ఇంజనీరింగ్ అధికారులు, పంచాయతీ సెక్రటరీలు, పాల్గొన్నారు.



# జర్నలిస్టుల హక్కుల సాధన కోసం ఉద్యమానికి సిద్ధం కావాలి

**- గుండగోని జయశంకర్ గౌడ్**

**జిల్లా అధ్యక్షులు టీయూడబ్ల్యూజే హెచ్-143**



చండూర్, మేజర్‌న్యూస్ : జర్నలిస్టులకు ప్రయోజనం చేకూర్చే అక్రిడేషన్ కార్డుల జారీలో కోతలు విధించడానికి ప్రయత్నాలు జరుగుతున్నట్లు తమ దృష్టికి వచ్చిందని, అవసరమైతే రోడ్డు ఎక్కి అయినా జర్నలిస్టుల హక్కులకు భంగం కలగకుండా ప్రత్యక్ష పోరాటాలకు టియుడబ్ల్యూజే హెచ్-143 యూనియన్ ప్రత్యక్ష పోరాటా లకు సిద్ధంగా ఉంటుందని సంఘం జిల్లా అధ్యక్షులు గుండగోని శంకర్ గౌడ్ అన్నారు. శుక్రవారం మునుగోడు నియోజకవర్గం జర్నలిస్టుల విస్తృతస్థాయి సమా వేశం టీయూడబ్ల్యూజే హెచ్-143 ఆధ్వర్యంలో గట్టుప్పల్‌లోని రైతు వేదికలో నిర్వహించిన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరై ఆయన మాట్లాడారు. టీయూడబ్ల్యూజే ట్రేడ్ యూనియన్ కార్మిక సంఘం ఏ ఒక్క పార్టీకి వ్యతిరేకం, అనుకూలం కాదని, ఏ ప్రభుత్వం ఉన్నా జర్నలిస్టుల హక్కులకు భంగం కలగకుండా, వారి సంక్షేమం కోసం మాత్రమే పనిచేస్తుందని ఆయన వెల్లడించారు. తెలంగాణలో 10 సంవత్సరాల పాటు అధికారంలో ఉన్న ప్రభుత్వంతో జర్నలిస్టులకు అవసరమైన అనేక హక్కులను సాధించుకోవడం జరిగిందని, జర్నలిస్టుల సంక్షేమం కోసం నిధిని సమకూర్చుకొని కరోనా సమయంలో ప్రాణాలు కోల్పోయిన కుటుంబాలకు అండగా నిలిచి ఒక్కొక్క కుటుంబానికి రెండు లక్షల రూపాయలు సహాయం అందించడంతోపాటు, వారి పిల్లల విద్యాభివృద్ధి కోసం కృషి చేయడం జరిగిందని,, ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా జర్నలిస్టులందరికీ అండగా నిలిచిన చరిత్ర టీయూడబ్ల్యూజే హెచ్ -143కి దక్కుతుందని గుండగోని జయశంకర్ గౌడ్ అన్నారు. జర్నలిస్టుల యూనియన్ ను పటిష్టవంతం చేయడానికి మండల స్థాయి నుండి సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని ముమ్మరం చేస్తే వారం రోజుల్లోగా సభ్యత్వం తీసుకున్న ప్రతి ఒక్కరికి యూనియన్ గుర్తింపు కార్డులు జారీ చేస్తామని తెలిపారు. మునుగోడు నియోజకవర్గంలోని చండూరు, నాంపల్లి, మరిగూడెం, గట్టుప్పల్, మునుగోడు, మండల కమిటీలను నూతన కమిటీలను వెంటనే ఏర్పాటు చేయాలని ఆదేశించారు. సభ్యత్వం ఉన్నవారికి మాత్రమే కమిటీలలో చోటు కల్పించాలని గుండగోని జయశంకర్ గౌడ్ అన్నారు. జర్నలిస్టుల విస్తృతస్థాయి సమావేశానికి ఐజేయు జాతీయ కౌన్సిల్ మెంబర్ అవార్ భాస్కర్ కార్యక్రమానికి హాజరై జర్నలిస్టులను ఉద్దేశించి మాట్లాడారు. సీనియర్ జర్నలిస్ట్ గాలెంక గురుపాదం మాట్లాడుతూ జర్నలిస్టులకు పైసా ఆదాయం లేకున్నా ఈర్ష స్వభావంతో కలిసికట్టుగా ఉండడం లేదని, ఐక్యత లోపిస్తే జర్నలిస్టుల ఉనికి ప్రమాదంలో పడుతుందని ఆయన హెచ్చరించారు. టీయూడబ్ల్యూజే జిల్లా ఉపాధ్యక్షులు పోలగోని లక్ష్మీకాంత్ గౌడ్ నియోజకవర్గ విస్తృత స్థాయి సమావేశాన్ని నిర్వహించి అందరి మన్ననలు అందుకున్నారు. ఈ సందర్భంగా మునుగోడు నియోజకవర్గ టీయూడబ్ల్యూజే -143 నూతన కమిటీకి అధ్యక్షులుగా బొడ్డు సతీష్ గౌడ్, నియోజకవర్గ ప్రధాన కార్యదర్శిగా కోడి రాములు ను ఏకగ్రీవంగా ఎంపిక చేశారు. నియోజకవర్గ ఉపాధ్యక్షులుగా కామిశెట్టి యాదయ్యను ఎన్నుకున్నారు. త్వరలో పూర్తిస్థాయి కమిటీని ప్రకటిస్తామని నూతన అధ్యక్ష కార్యదర్శులు బొడ్డు సతీష్ గౌడ్, కోడి రాములు తెలిపారు. ఈ కార్యక్రమంలో సీనియర్ జర్నలిస్ట్ ఎం గాలయ్య, శ్రీశైలం, రామస్వామి, జి వినోద్ కుమార్, తదితరులు పాల్గొన్నారు. జిల్లా అధ్యక్షులు గుండగోని జయశంకర్ గౌడ్, ఐజేయు జాతీయ కౌన్సిల్ మెంబర్ ఆవారు భాస్కర్, జిల్లా ఉపాధ్యక్షులు లక్ష్మీకాంత్ గౌడ్, సీనియర్ జర్నలిస్టులు గాలెంక గురుపాదం, ఎం.గాలయ్య, మునుగోడు నియోజకవర్గం యూనియన్ నూతన అధ్యక్ష కార్యదర్శులకు పాత్రికేయులు శాలువాలు కప్పి ఘనంగా సత్కరించారు.

# మధ్యాహ్న భోజన పథకాన్ని పరిశీలించిన వ్యవసాయ విస్తరణ అధికారి లక్ష్మణ్

చౌటుప్పల్, మేజర్‌న్యూస్ : యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంతరావు ఆదేశాల మేరకు శుక్రవారం చౌటుప్పల్ మండల పరిధిలోని అల్లాపురం గ్రామ ప్రాథమిక పాఠశాలలో మధ్యాహ్న భోజన పథక శైలిని చౌటుప్పల్ వ్యవసాయ విస్తరణ అధికారి చాడ లక్ష్మణ్ పరిశీలించారు. పరిశీలించిన దాంట్లో స్టోర్ రూమ్, భోజనశాల, మంచినీరు, బియ్యం వాటిపై పరిశీలన చేశారు. అనంతరం విద్యార్థులు కలిసి మధ్యాహ్న భోజనం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. విద్యార్థులకు నాణ్యమైన భోజనం, మంచినీరును అందించేలా



చూడాలని ఉపాధ్యాయులు సూచించారు. ఆయనతోపాటు పాఠశాల ప్రధానోపాధ్యాయులు భాస్కర్ పాల్గొన్నారు.

# లక్ష్యం

నాంపల్లి, మేజర్‌న్యూస్ : పడుకున్నవాడు లేచి తిరిగి మళ్లీ పడుకోవడమే జీవితమని కొందరంటున్నారు. 'కలకానిది విలువైనది జీవితం' అన్నాడు.. శ్రీశ్రీ. జీవితం ప్రవాహం, జీవితం నది, జీవితం స్రవంతి. ప్రవాహం నిరంతరం కదులుతుంటుంది. కదలికలేని ప్రవాహం లేదు. నది నిరంతరం చలనంతో ఉంటుంది. అయినా చలించినట్టు కనబడదు. నిరంతరం కదులుతూ కదిలినట్టు కనిపించనిదే జీవితం అంటాడు దాశరథి రంగాచార్య. నది ప్రవాహం జీవనవేగాన్ని సంకేతిస్తున్నది. నీటి పరుగు చైతన్యాన్ని సూచిస్తున్నది. జీవిత ప్రవాహం ప్రచండ వేగంతో వెళ్లిపోతూ ఉంది. అందులో ఎవరెవరి సంస్కారాన్ని బట్టి వాళ్లు తమ సుఖం కోసం కొట్లాడుకుంటున్నారు అంటాడు అసమర్థుని జీవయాత్రలో గోపీచంద్. అసలు మనం సక్రమంగా జీవించలేకపోతున్నాం... జీవితంలో అనేకనేక అవకాశాలు మన ముందు కొస్తుంటాయి. అన్నీ ముఖ్యమనిపించినా ఎదురైన ప్రతి అవకాశం అందివుచ్చుకోలేము. అందుకే జీవితానికి ఒక లక్ష్యాన్ని నిర్దేశించుకొని దానికున్న అవకాశాలను పరిశీలించుకుని ముందుకు పోవాల్సి ఉంటుంది. నీటి ప్రవాహాన్ని ఆదర్శంగా తీసుకోవాలి. ప్రవాహానికి అడ్డువస్తే నీళ్లు అక్కడే ఆగిపోవు. కొత్తదారి వెతుక్కొని కొండల్లో జలపాతాలుగా రాళ్ల మధ్య పాయలుగా, ఇసుకమేటల్లో ఏర్లుగా ప్రయాణాన్ని సాగిస్తాయి. విద్యార్థి అయితే తాను ఏ వృఎత్తిలో స్థిరపడదలచుకున్నాడో లక్ష్యాన్ని నిర్ణయించుకోవాలి. అందుకనుగుణమైన కోర్సునే ఎంచుకోవాలి. ఊహల్లో విహరించకుండా వ్యూహంతో చదివితే లక్ష్యం సిద్ధిస్తుంది. ఎక్కడో మారుమూల ప్రాంతంలో పేదరికంతో పోరాడుతూ... గోపాలకృఎష్ణ ఐఏఎస్ లక్ష్యంగా నిర్దేశించుకుని విజయం సాధించిన అనుభవం మన కండ్లముందే కనబడుతున్నది. "ఒక నదిని దాటడం నీ లక్ష్యమైతే.. అందుకు నావగాని, వంతెనగాని లేకుండా నదిని దాటడం సాధ్యం కాదు" అన్నాడు మావో. అంటే లక్ష్యం మంచిదైనా దాన్ని చేరుకోవడానికి నిర్ణయించుకునే సాధనాలపైన జయపజయాలు ఆధారపడి ఉంటాయి. ఏ లక్ష్య సాధనకైనా క్రమశిక్షణ అవసరం. వ్యక్తిగత లక్ష్యాలతో లాభనష్టాలూ కష్టసుఖాలు ఆయా వ్యక్తుల వరకే పరిమితం అవుతాయి. అదే మన సమాజానికి బాధ్యత వహించినప్పుడు సమిష్టి లక్ష్యంగా మారుతుంది. తప్పుడు లక్ష్యాల వల్ల మనమే కదా నష్టపోయేది అనుకుంటే కుదరదు. దాని ప్రభావం మొత్తం సమాజంపైనా ఉంటుంది. లక్ష్యాలు ఉన్నతమైనవైతే సాధనఎలాంటివైనా పరవాలేదా? శంకరాచార్యుడు జీవాత్మ - బ్రహ్మాత్మల ఏకత్వాన్ని తెలుసుకోవడమే లక్ష్యం అన్నాడు. ఇందుకు జ్ఞాన సంపాదన మార్గమన్నాడు. వీరు వాస్తవ జీవితంతో సంబంధం లేని లక్ష్యాన్ని ఎంచుకున్నారు.

కమ్యూనిస్టుల దృఎష్టిలో జీవిత లక్ష్యం మానవజాతి సుఖసంపదలతో జీవించడం. భౌతికంగానూ, సాంస్కృఎతికంగానూ అంతకంతకు ఉన్నత శిఖరాలకు అందుకోవడం. ప్రతి మానవుడు తోటి వారితో కలిసి మానసిక శక్తులను అభివృఎద్ధి చేసుకోవడానికి అంతకంటే ఎక్కువ స్వేచ్ఛ సంపాదించడం. పరాయి పాలనకు స్వస్తిపలికి స్వాతంత్ర్యం సాధించుకునేందుకు భారత ప్రజలు శత సంవత్సరాలు పోరుసల్పారు. ఈ వందేండ్ల స్వాతంత్ర్య పోరాటం మన లక్ష్యంగా ఉన్నది. లక్ష్యం మహోన్నతమైనదని అందరూ అంగీకరించారు. ఏకాభిప్రాయానికి వచ్చారు. కానీ సాధన మార్గం విషయంలో ఏకాభిప్రాయం కుదరకపోవచ్చు. అహింసను జీవిత లక్ష్యంగా పెట్టుకున్న గాంధీ మహాత్ముడే పిరికితనంతో బానిస జీవితం గడపడం కన్న దౌర్జన్యంతో శత్రువును ప్రతిఘటించడం మంచిదన్నాడు. ఉరితీయబడ్డ భగత్‌సింగ్ దేశభక్తిని పొగుడుతూనే అతడు ఎంచుకున్న మార్గం సరైనది కాదంటూ గాంధీజీ పెట్టిన తీర్మానం కాంగ్రెస్‌లో వీగిపోయింది. ఆ కాలంలో దేశం కోసం పోరాడి అమరులైన వారందరు వీరులుగా కీర్తింపబడ్డారు. స్వాతంత్ర్యం సిద్ధించింది. అప్పుడు ఏంచేయాలి అనే ప్రశ్న ముందుకు వచ్చింది. ఒక సమస్యను పరిష్కరిస్తే ఆ సమస్య పరిష్కారంలో మరొక సమస్య పుట్టుకొస్తుంది. ఒక గమ్యాన్ని చేరుకొని అక్కడే ఆగిపోవడం కాదు. ఎప్పటికప్పుడు సమస్త అవకాశాలను వినియోగించుకుంటూ నూతన లక్ష్యాలను చేరుకోవటం. విజయాల మీద విజయాలు సాధిస్తూ కొనసాగించే అనంతయాత్ర, అట్టి యాత్రలో ప్రతిలక్ష్యం ఒక మజిలీ, మరొక లక్ష్యాన్ని సాధించడానికి అదొక ప్రారంభం. నూతన లక్ష్యాలను నిర్దేశించుకునేటప్పుడు మన మార్గం, గమ్యాన్ని బట్టీ పరిస్థితులను బట్టీ కూడా ఉంటుంది. గమ్యాన్ని మరచిపోతే కోరిన లక్ష్యం కాక విరుద్ధమైన ఫలితాలు వస్తాయి. భారత రాజ్యాంగంలో సోషలిజం లక్ష్యంగా ప్రకటించారు. దాన్ని సాధించాలంటే పెట్టుబడిదారీ పద్ధతులు ఎన్నటికీ పనికిరావు. నెరవేరని లక్ష్యాలు పెట్టుకుంటే ఎవరైనా కొంత కాలానికి గందరగోళంలో పడిపోతారు. భవిష్యత్తు చీకటిగా మారుతుంది. మనిషి సంఘ జీవితాన్ని నియంత్రించటానికి రాజ్యం ఏర్పడింది. అది ఏది చెయ్యాలి, ఏది చేయకూడదో చెబుతుంది. అది ఎక్కువ మందిని బాధపెట్టే స్థితికి వస్తుంది. ఆ బాధలు ఏంచేస్తే పోతాయో లక్ష్యం నిర్ణయించుకోవాలి. బాధలు లేని సమాజం కోసం పాటు పడాలి. ఏదీ తనంత తానై నీదరికిరాదు శోధించి సాధించాలి.

# ఘనంగా టైలర్స్‌డే వేడుకలు



నేరేడుచర్ల, మేజర్‌న్యూస్ ః పట్టణంలో టైలర్స్ డే వేడుకలను టైలర్లు శుక్రవారం ఘనంగా జరుపుకున్నారు. మండల టైలర్స్ ఓనర్స్ యూనియన్ అధ్యక్షుడు షేక్ చాంద్‌పాషా కుట్టుమిషన్ కనిపెట్టిన విలియమ్స్‌వో చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించినంతరం టైలర్స్ జెండాను ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రతి టైలర్ లేబర్ కార్డును సద్వినియోగం చేసుకోవాలన్నారు.ప్రతి టైలర్‌కు సబ్సిడి మీద రుణం ఇప్పించాలని ఆయన ప్రభుత్వాన్ని కోరారు. కార్యక్రమంలో శ్రీనివాసచారి, పిల్లలమర్రి పుల్లారావు,లతీఫ్,రాజేష్,జోసెఫ, ఆనంద్, బషీర్, సైదులు, శంకర్, మైబెల్లి, ప్రసాద్, శ్రీనివాస్, అంజయ్య, సైదులు, లక్ష్మయ్య, వెంకటేశ్వర్లు, బాలసైదా, శ్రీను, శ్రీనివాసచారి,రవి,రఫీ, సత్యనారాయణ, వెంకటయ్య, మీరా పాల్గొన్నారు.

**హుజూర్‌నగర్‌రూరల్ ః** పట్టణ టైలర్స్ యూనియన్ ఆధ్వర్యంలో టైలర్స్‌డేను



శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కుట్టు మిషన్ కనిపెట్టి లక్షలాది మందికి జీవనోపాధి కల్పించిన కుట్టుమిషన్ కనిపెట్టిన విలియమ్స్ హోవేను స్మరించుకుని ఆయన చిత్రపటానికి పూలమాలలు నివాళులర్పించారు.టైలర్స్ డే జెండాను కర్నాటి శ్రీనివాసులు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా టైలర్స్ జిల్లా నాయకులు బాజీవుల్లా మాట్లాడుతూ నిరుపేదల టైలర్స్‌కు ఇండ్ల స్థలాలు, డబుల్‌బెడ్‌రూం ఇండ్లు, రేషన్ కార్డులు ఇవ్వాలని ప్రభుత్వాన్ని కోరారు. కార్యక్రమంలో రామారావు, శ్రీరాములు, డేవిడ్, గొట్టె అంజి, సత్యనారాయణ, వెంకటేశ్వర్లు, కాటయ్య, శ్రీనివాస్, జానీ, రామకృష్ణ, నరసింహారావు, రాము, సాగర్, కృష్ణ, సీతయ్య పాల్గొన్నారు.

**కోదాడ :** కోదాడ మాస్టర్ అసోసియేషన్, టైలరింగ్ వర్కర్స్ యూనియన్ ఆధ్వ




ర్యంలో శుక్రవారం టైలర్స్ డే వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో సిఐటియు జిల్లా కోశాధికారి కోటగిరి వెంకట్ నారాయణ పాల్గొని మాట్లాడారు. టైలరింగ్ వర్కర్స్ దుర్భర జీవితాన్ని గడుపుతున్నారని ప్రభుత్వ పథకాలు వారికి వర్తింపజేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ ఎస్.కె.బషీర్, బారాస పట్టణ అధ్యక్షుడు ఎస్.కె నయీమ్, డాక్టర్ బ్రహ్మం, యూనియన్ అధ్యక్షులు షేక్ జానీ, సంఘం నాయకులు వివిధ పార్టీల నాయకులు, టైలర్స్ యజమానులు, టైలర్స్ కార్మికులు పాల్గొన్నారు.

**చౌటుప్పల్ :** చౌటుప్పల పురపాలక కేంద్రంలోని చౌటుప్పల్ జెంట్స్ లేడీస్




టైలరింగ్ అసోసియేషన్ ఆధ్వర్యంలో జాతీయ దర్జీల దినోత్సవం పురస్కరించుకొని జాతీయ రహదారి వెంట ర్యాలీ నిర్వహించారు. అనంతరం కేక్ కట్ చేసి ఇరువురు శుభాకాంక్షలు తెలుపుకున్నారు. ఈ సందర్భంగా చౌటుప్పల్ జెంట్స్ లేడీస్ టైలరింగ్ అసోసియేషన్ అధ్యక్షులు మార సంగమేశ్వర్ మాట్లాడుతూ... దర్జీలకు ఉచిత విద్యుత్తు కల్పించాలని ప్రభుత్వాన్ని కోరారు.ఉచిత భీమా,హెల్త్ కార్డులు రుణాలు మంజూరు చేయాలని తెలిపారు. 50 సంవత్సరాలు నిండిన టైలర్లకు పెన్షన్ కల్పించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో కమిటీ ప్రధాన కార్యదర్శి గుంటి వెంకటేశ్వర్లు, గౌరవ అధ్యక్షులు ఆదిమూలం శంకర్, కొంగరి కనకయ్య రాపోలు పరమేష్ వనమాల అడుగు కృష్ణ సూర భూమేష్ కొయ్యడ నరసింహ సోమేశ్ కృష్ణ వెంకటేశం రవి బాలాజీ యాదగిరి గణేష్ భాస్కర్ మహేష్ దశరథ శంకర్ శీను రమేష్ ఈశ్వరయ్య ప్రహ్లాద్ యాదిరెడ్డి గోవర్ధన్ ఆనంద్ శ్రీనివాసు, శంకరయ్య రఘుపతి స్వామి వెంకటరత్నం ప్రేమ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ శ్రీ శ్రీ దక్షిణేశ్వర స్వామి దేవాలయంలో బ్రహ్మోత్సవాలు



భువనగిరి, మేజర్‌న్యూస్ : ఓం నమశ్శివాయ ఓం దక్షిణేశ్వరాయ మహాశివరాత్రి సందర్భంగా శ్రీశ్రీశ్రీ దక్షిణేశ్వర స్వామి దేవాలయంలో నాలుగు రోజులపాటు అంగరంగ వైభవంగా బ్రహ్మోత్సవాలు నిర్వహించడం జరిగింది. స్వామివారికి అత్యంత వైభవంగా కళ్యాణ మహోత్సవం పల్లకి ఊరేగింపు భువనగిరి పట్టణ ప్రజలు అత్యధిక సంఖ్యలో పాల్గొని స్వామివారి పూజా కార్యక్రమాలలో కళ్యాణ మహోత్సవంలో పల్లకి ఊరేగింపులో భారీ సంఖ్యలో పాల్గొనడం జరిగింది. దక్షిణేశ్వర స్వామి దేవాలయ కమిటీ చైర్మన్ రత్నాపురం శ్రీశైలం గారు మాట్లాడుతూ భువనగిరి పట్టణంలో మహాశివరాత్రి సందర్భంగా దేవాలయంలో అత్యంత వైభవంగా విద్యుత్తి కాంతులతో పువ్వుల డెకరేషన్తో కాషాయ జెండాలతో స్వామివారిని గజమాలతో అందంగా అలంకరించి భక్తులకు తేజోమయంగా కాంతులు కాంతులు విరజల్లుతూ అద్భుతంగా దర్శనం ఇచ్చిన దక్షిణేశ్వరుడు మహాశివరాత్రి నాడు అందమైన అలంకరణ లో స్వామివారిని దర్శించుకున్న భక్తులు శివనామ శంభో శంకర అంటూ స్మరణతో హోరెత్తించారు ఉపవాస దీక్షలో ఉన్న భక్తులకు దర్శనానికి వచ్చిన భక్తులకు పండ్ల రసాలను అందించడం జరిగింది .గణపతి పూజతో మొదలై మహా అన్నదన్న దానంతో ప్రసాద వితరణతో కార్యక్రమాలు నాలుగు రోజులపాటు అత్యంత వైభవంగా నిర్వహించాము దాతలు ఇచ్చిన విరాళాలతో ఏర్పాటును ఘనంగా నిర్వహించడం జరిగింది . మహాశివరాత్రి సందర్భంగా పచోట్ల సురేష్ చంద్ సాయి భజన బృందాలతో భజన కార్యక్రమాలు అమ్మాయి జ్యోతిర్మయి రెడ్డి కూచిపూడి నృత్యంతో భక్తులను జాగరణ సమయంలో భక్తి తో నృత్య ప్రదర్శన తో అలరించింది. స్వామి అమ్మవార్ల విగ్రహాలను పల్లకి తో ఎంతో అత్యంత ఘనంగా కోలాటాలతో డీజే చప్పుడుతో సన్నాయి మేళంతో ప్రత్యేకంగా భువనగిరి పట్టణ మహిళలు అందరూ అధిక సంఖ్యలో ఉత్సాహంగా పాల్గొని స్వామివారి ముందు మంగళ హారతులతో స్వాగతం పలికి కోలాటాలతో నృత్యాలు చేశారు. అనంతరం మహా అన్నదాన కార్యక్రమాన్ని పెద్ద ఎత్తున సుమారు 1000 మంది భక్తులు పాల్గొని అన్నప్రసాదాన్ని స్వీకరించారు. ఏకాదశ రుద్రాభిషేకలలో ముఖ్యఅతిథిగా భువనగిరి మున్సిపల్ కమిషనర్ గాదారి రామలింగం పూజలు నిర్వహించారు.రుద్ర హోమం స్థానిక కౌన్సిలర్ రత్నాపురం బలరాం కుటుంబ సమేతంగా నిర్వహించారు. మున్సిపల్ వైస్ చైర్మన్ మాయా దశరథ కుటుంబ సమేతంగా స్వామివారిని దర్శించుకున్నారు. జిల్లా నాయకులు చందా మహేందర్ గుప్తా, అన్నదాన కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా %ఎఎ ్రా% జిల్లా అధ్యక్షులు పొత్నక్ రాఘవేందర్, మరియు వారి కుమారుడు పోలా శ్రీనివాస్ గుప్తా, దేవరకొండ నరసింహ చారి గారు పల్లకి ఊరేగింపుని ప్రారంభించారు. కాలేరు లక్ష్మణరావు, సాదు ఉపేందర్, తోట భాను, ఆలయ కమిటీ ప్రధాన కార్యదర్శి ఎంజాల రాంప్రసాద్, ఆలయ కమిటీ ఉపాధ్యక్షులు రత్నాపురం శ్రీరాం, సోమి గారి బాలకిషన్ ఆలయ పునర్నిర్మాణ దాతలు రత్నం రాజు నర్సింగ్ భారతి, బోనబోయిన బాలరాజు, రత్నాపురం బాలరాజు, బండారు వెంకటేష్, సోమిగారి భరత్, బాలు,జమ్ముల నవీన్, రత్నాపురం రాము మరియు మున్సిపల్ కౌన్సిలర్ బుర్ర రాకేష్,బెల్లంకొండ ఉపేందర్,గౌటి మల్లికార్జున్, కొంచెం విజయ్,రత్నాపురం ప్రభాకర్,మైలారం ప్రదీప్ కుమార్,రత్నాపురం గణేష్,రాచమల్ల శ్రీనివాస్ దోస పార్టీ కిరణ్, తునికి కళ్యాణ్, తునికి ఆకాష్ తేజ, రత్నాపురం మహేష్, రత్నాపురం వివేక్, రత్తుపెల్లి ఉదయ్, రత్నాపురం మణికంత, మైలారం బాలకృష్ణ, రత్నాపురం నరసింహ మరియు మహిళలు పెద్ద ఎత్తున పూజా కార్యక్రమంలో పాల్గొన్నారు.

# జీఎస్టీ

నార్కట్‌పల్లి, మేజర్‌న్యూస్ ః జీఎస్టీ అమలుతో పేదలకు లాభం జరుగుతుందని చెప్పిన మోడీ అమెరికాలో 20 టాప్ కంపెనీల సీఈఓల సమావేశంలో వస్తుసేవల పన్ను సంస్కరణలు చేశామనీ, భారత పన్నుల విధానం అమెరికా బిజినెస్ పాఠశాలల్లో పాఠ్యాంశంగా చేర్చవచ్చునని ప్రచారం చేస్తున్నారు. మనదేశ భక్తులు బడుగుల నెత్తిమీద చెయ్యిపెట్టి బడా కార్పొరేట్ సంస్థలకు స్వాగతం పలుకుతున్నారు. మోడీ ద్వంద్వ నీతి బట్టబయలైంది.

కేంద్ర ప్రభుత్వం వస్తుసేవల పన్ను ప్రారంభాన్ని ఒక పెద్ద ఘనకార్యంగా భావిస్తోంది. కేంద్ర పన్నుల విధానానికి వ్యతిరేకంగా వస్త్ర వ్యాపారులు బంద్ పాటించారు. వివిధ రకాల నిరసనలు తెలుపుతున్నారు. వస్త్ర పరిశ్రమలో వెయ్యి రూపాయలు విలువగల వస్త్రాలు కొంటే ఒక పన్ను విధానం, దాటితే మరొక పన్ను విధించటం వల్ల పన్నులు భారంగా పరిణమించనున్నాయి. ముఖ్యంగా చేనేత వస్త్రాల ఉత్పత్తి ఖర్చులు ఎక్కువగా ఉంటాయి. కాబట్టి జీఎస్టీ భారంతో చేనేతరంగం మరింత రక్షణ లేకుండాపోయే ప్రమాదం ఉంది. బీడీ పరిశ్రమ దివాళా తీసి లక్షలాదిమంది బీడీ కార్మికులు ఉపాధిలేక రోడ్డున పడతారు. పాత పన్నుల విధానంలో 18శాతం పన్ను చెల్లిస్తున్నారు. ఇప్పుడు 28శాతానికి పెరగడం వలన అమ్మకాలు పడిపోతాయి. పరిశ్రమలు మూతపడతాయి. కాబట్టి బీడీ పరిశ్రమను జీఎస్టీ నుండి మినహాయించాలనే కోరిక సమంజసమైనదే. ఒకప్పుడు పాలకులు చిన్న పరిశ్రమలను పెద్ద పరిశ్రమల పోటీ నుండి కాపాడేందుకు ప్రత్యేకమైన పన్ను రాయితీలు ఇచ్చేవారు. ఇప్పుడు టర్నోవర్‌ను నామమాత్రంగా పెంచి పన్ను భారాల నుండి మినహాయింపు లేకుండా చేశారు. పన్నుల భారం, కార్పొరేట్ సంస్థల పోటీ తట్టుకోలేక పరిశ్రమలు మూతపడతాయని ఆర్థిక నిపుణులు చెబుతున్నారు. మరొకవైపు జీఎస్టీ అమలు వలన లక్షల ఉద్యోగాలు వస్తాయని ఊదరగొడుతున్నారు. పాలకులు నిరుద్యోగులను భ్రమలకు గురిచేస్తున్నారు.

దేశంలో ఇప్పటికి 60శాతం మందికి పైగా వ్యవసాయం మీద ఆధారపడి పనిచేస్తున్నారు. ఈ రంగం అనేక ఒడిదుడుకులను ఎదుర్కొంటున్నది. పంటలకు గిట్టుబాటు ధరలు రాక అన్నదాతలు అప్పులపాలై ఆత్మహత్యలకు పాల్పడుతున్నారు. జీఎస్టీ వ్యవసాయ రంగాన్ని కూడా విడిచిపెట్టలేదు. గతంలో అన్ని రకాల ఎరువుల మీద వ్యాట్ 5శాతం మాత్రమే ఉండేది. వస్తుసేవల పన్నులు అమలు అయితే అదనంగా 7శాతం పన్ను పెరుగుతుంది. అదే స్థాయిలో ఎరువుల ధరలు కూడా పెరుగుతాయి. క్రిమి సంహారక మందుల మీద 18శాతానికి పన్నులు పెరుగుతాయి. గోరుచుట్టుపై రోకటిపోటులాగా ఇప్పుడు జీఎస్టీ పన్నుల వలన రైతు నెత్తిన అప్పులు పెరుగుతాయి. ప్రజలెవ్వరూ కోరకుండా పన్నుల విధానాలలో పాలకులు మార్పులు ఎందుకు చేస్తున్నారు? అసలు దేశమంతా ఒకే పన్ను పద్ధతి పాటించాలని ఎవరు బలవంత పెట్టారు? కేంద్ర పాలకులు కార్పొరేట్ శక్తుల పంచన చేరారు. ముందు రిటైల్ రంగంలో సంస్కరణలు చేశారు. వాల్‌మార్ట్ లాంటి సంస్థలకు స్వదేశీ గుత్త సంస్థలకు తలుపులు తెరిచారు.

కార్పొరేట్ పంజరంలో చిక్కిన అధికార పార్టీ చిలుకలు ఒకే దేశం ఒకే పన్ను ఉండాలనే చిలుక పలుకులు పలికారు. ప్రజలకు లాభం జరుగుతుందని ప్రచారం చేశారు. ఏకాభిప్రాయ సాధన పేరుతో అనేక ప్రయత్నాలు చేసి, పార్లమెంట్‌లో రాజ్యాంగ సవరణ ద్వారా ఒకే పన్ను ఆమోదింపజేసుకున్నారు. ఫెడరల్ వ్యవస్థపై వేటు వేశారు. గతంలో పన్నుల వ్యవస్థ కేంద్రం చేతిలో ఉండాలా రాష్ట్రం చేతిలో ఉండాలా అని రాజ్యాంగ నిర్మాతలు చర్చించి ప్రత్యక్ష పన్నులు కేంద్రం, పరోక్ష పన్నులు రాష్ట్రాలకు హక్కు భుక్తం చేశారు. ఒకే పన్ను విధానం రావడంలో కేంద్రం ముందు రాష్ట్రాలు సాగిలపడే పరిస్థితి వచ్చింది. వస్తుసేవల పన్నును నిర్ణయించడానికి జీఎస్టీ కౌన్సిల్ ఏర్పడింది. గతంలో పరోక్ష ప్రత్యక్ష పన్నుల వసూలు ఉండేది. ఇప్పుడు మొత్తం పన్నులను మూడు కేటగిరీలుగా విభజించి పన్నులు వేయాలని నిర్ణయించారు. జీఎస్టీ సమావేశానికి హాజరైన రాష్ట్ర మంత్రి తారక రామారావు కొత్తచట్టం వలన రూ.11వేల కోట్ల భారం తెలంగాణపై పడుతుందని తెలిపారు. ఒక్క తెలంగాణ రాష్ట్రంలోనే ఇన్ని భారాలు పడితే దేశ ప్రజలపై ఎంత భారం పడుతుందో తలుచుకుంటేనే కడుపు తరుక్కుపోతోంది. ముందూ వెనకా ఆలోచించకుండానే టీఆర్‌ఎస్ ప్రభుత్వం కేంద్రం అడిగిందే తడవుగా జీఎస్టీని ఆమోదించిన ఫలితంగా ప్రజలపై పెద్ద ఎత్తున భారాలు పడుతున్నాయి. వస్తుసేవల పన్ను విధానంలో మార్పులు జరగాలంటే కేంద్రానికి ఇష్టం లేకుండా ఏదీ జరగదు. కౌన్సిల్‌లో 75శాతం మంది ఆమోదిస్తేనే అమలు జరుగుతుంది. కానీ మొత్తం రాష్ట్రాల ఓటు విలువ 66.6శాతం మాత్రమే. అందుకే టీఆర్‌ఎస్ ప్రభుత్వం చేతిలో ఉన్న హక్కును పోగొట్టుకొని, బీడీ పరిశ్రమకు మిషన్ భగీరథకు పన్ను మినహాయించాలని కోరడం అత్యంత విచారకరం. జీఎస్టీ అమలు కాకముందే రాష్ట్రాల మీద కేంద్రం పెత్తనం పెరిగింది. భవిష్యత్‌లో ఇంకా పెరుగుతుంది. తెలంగాణలో పెద్ద ఎత్తున నిధులు ఖర్చు చేశామని బీజేపీ అధ్యక్షుడు అమిత్‌షా చెప్పారు. ముఖ్యమంత్రి కేసీఆర్ వాస్తవాలు ఏమిటో బయటపెట్టారు. చేతులు కాలాక ఆకులు పట్టుకుంటే ఏంలాభం? జీఎస్టీ అమలుతో పేదలకు లాభం జరుగుతుందని చెప్పిన మోడీ అమెరికాలో 20 టాప్ కంపెనీల సీఈఓల సమావేశంలో వస్తుసేవల పన్ను సంస్కరణలు చేశామనీ, భారత పన్నుల విధానం అమెరికా బిజినెస్ పాఠశాలల్లో పాఠ్యాంశం.గా చేర్చవచ్చునని ప్రచారం చేస్తున్నారు. మనదేశ భక్తులు బడుగుల నెత్తిమీద చెయ్యిపెట్టి బడా కార్పొరేట్ సంస్థలకు స్వాగతం పలుకుతున్నారు. మోడీ ద్వంద్వ నీతి బట్టబయలైంది.

# బతకాలంటే యుద్ధం చేయాలా ?

త్రిపురారం, మేజర్‌న్యూస్ ః ఏలికలకు రైతులు అక్కరలేదేమో...! కానీ ఈ దేశానికి రైతులు కావాలి... భూమిని బువ్వగా మార్చి ప్రజల ఆకలి తీర్చడానికి ఈ దేశానికి రైతులు కావాలి. అందుకు వారికి భూమి కావాలి... సాగుకు సాయం కావాలి. నెత్తురు చెమటగా చేసి, సత్తువ ధారపోసి మన్నును అన్నంగావించే వ్యవసాయం వారికి ఫలసాయం కావాలి.... మన ఏలికలకు రైతులు అక్కరలేదు కానీ, రైతుకు ఆధారమైన భూమి కావాలి. భూమి మీద గాలి, నీరు, మట్టితో పాటు భూమి తన గర్భంలో దాచుకున్న అనంతమైన సంపద కావాలి. ఎవరి కోసం..? ప్రజల కోసమే అనుకుంటే పొరబాటు..! కంపెనీల కోసం... కంపెనీల యజమానుల కోసం..!! ఎందుకంటే వారి సేవకే ఈ ప్రభుత్వాలు. ఇవి పైకి ప్రజలెన్నుకున్న ప్రభుత్వాలుగానే కనిపిస్తాయి. కానీ ఇవి కార్పొరేట్లు కోరుకున్న ప్రభుత్వాలు. వీరు తలచుకుంటే అమెరికాలో నిలువెల్లా టెంపరితనం నిండిన ట్రంప్‌నైనా అధ్యక్షుడిని చేయగలరు, ఇండియాలో గుజరాత్‌ను రక్తసిక్తం చేసిన మోడీనైనా ప్రధానిని చేయగలరు. కానీ అక్కడ ట్రంపైనా, ఇక్కడ మోడీ అయినా సేవలు చేయవలసింది ఈ కార్పొరేట్ కంపెనీలకే... వారి కృాఎషి మొత్తం ప్రకృాఎతి సంపదను, మానవ శ్రమను కొల్లగొట్టి వీరికి కట్టబెట్టడానికే. ఇప్పుడు ప్రపంచమంతటా జరుగుతున్న ఈ తతంగమే దేశంలోనూ జరుగుతున్నది. మన రాష్ట్రంలోనే కాదు దేశమంతటా రైతుల్లో చెలరేగుతున్న అసంతృాఎప్తి జ్వాలలన్నీ దీనికి సూచికలే..!

# ఘనంగా భవాని రామలింగేశ్వర స్వామి రథోత్సవం

### మాజీ సర్పంచ్ మాస నీలిమ చంద్రశేఖర్ ఆధ్వర్యంలో అన్నదానం



మర్రిగూడ, మేజర్‌న్యూస్ : మండల కేంద్రంలో ఉన్న శివాలయం వద్ద శ్రీ భవాని రామలింగేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలు ఘనంగా నిర్వహించారు. శుక్రవారం స్వామివారి రథోత్సవ కార్యక్రమాన్ని ఎల్వి శర్మ ఆధ్వర్యంలో భక్తుల నడుమ పూజా కార్యక్రమాలు నిర్వహించారు. మండల కేంద్రమే కాకుండా చుట్టుపక్కల గ్రామాల భక్తులు పూజలో పాల్గొని మొక్కలు చెల్లించుకున్నారు. భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా శాశ్వత అన్నదాతలు మర్రిగూడ మాజీ సర్పంచ్ మాస నీలిమ చంద్రశేఖర్, కర్నాటి రాజమణి రామయ్య దంపతుల ఆధ్వర్యంలో భారీగా అన్న ప్రసాద వితరణ చేశారు. ఈ కార్యక్రమంలో బాలల హక్కుల పరిరక్షణ సభ్యులు పొనుగోటి అంజన్ రావు, ఎల్.వి.శర్మ, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు రవీందర్ రావు, బాలయ్య, శేఖర్, వెంకటయ్య, సైదులు, లోకేష్, కృష్ణ, సంతు, భాస్కర్ రావు గ్రామ పెద్దలు గ్రామస్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# ఆలయ ముఖద్వారం నిర్మించిన అంజన్ రావు




మర్రిగూడ, మేజర్‌న్యూస్ : మండల కేంద్రంలో ఉన్న శ్రీ భవాని రామలింగేశ్వర స్వామి ఆలయానికి ముఖద్వారాన్ని రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ సభ్యులు పొనుగోటి అంజన్న రావు తన సొంత నిధులతో సుమారు నాలుగు లక్షల రూపాయలతో ఆలయానికి ముఖద్వారాన్ని నిర్మించి శివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని వారు ప్రారంభించారు. అనంతరం రథోత్సవ కార్యక్రమాన్ని గ్రామస్తులతో కలిసి నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ ప్రధాన పూజారి లోకశర్మ, జిల్లా సంక్షేమ అధికారి కృష్ణవేణి, పొనుగోటి విజయరామారావు, సిడబ్ల్యూసి చైర్ పర్సన్ కృష్ణ, సిడిపిఓ సక్కుబాయి, మాస బాలరాజు ఎంఇఓ, మాజీ సర్పంచ్ మాసా నిలిమ చంద్రశేఖర్, అంగన్వాడీ సూపర్వైజర్ యశోద, వెంకటపేట బాలయ్య, కట్కూరు వెంకటేష్, కోలుకులపల్లి యాదయ్య, ప్రజా ప్రతినిధులు, గ్రామస్తులు భారీగా హాజరయ్యారు.

# మధ్యాహ్న భోజన పథకంలో కచ్చితంగా మెనూ పాటించాలి

### ఎంపీడీవో ఝాన్సీ లక్ష్మీబాయి

తుర్కపల్లి, మేజర్‌న్యూస్ : తుర్కపల్లి రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన విద్యార్థులకు మధ్యాహ్న భోజనం పథకంలో కచ్చితంగా నాణ్యత పాటించి, మెనూ ప్రకారం భోజనం అందించాలని లేనియెడల ప్రభుత్వపరంగా కఠినంగా చర్యలు ఉంటాయని, ఎంపీడీవో ఝాన్సీ లక్ష్మీబాయి హెచ్చరించారు. శుక్రవారం మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మధ్యాహ్న భోజన పథకాన్ని మండల పరిషత్ అభివృద్ధి అధికారిని పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె



విద్యార్థులతో కలిసి భోజనం చేసి సంతృప్తిని వ్యక్తం చేశారు. మెనూ ప్రకారం భోజనం అందిస్తున్నారా లేదా అని విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. ఏమన్నా సమస్యలు ఉంటే తమ దృష్టికి తీసుకురావాలని ఆమె కోరారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు రాంపల్లి శ్రీనివాస్ ,ఉపాధ్యాయులు బల్ల ఉపేందర్ రావు, దేస శ్రీనివాసచారి, పలుగుల సతీష్ కుమార్, ధూళిపాల జ్యోతి, ముసుగుల సుజాత, చింతలపూడి విశ్వేశ్వరరావు, బండి మధుకర్, రాజమైన అంబాజీ ,ఆదరాశి పల్లి వెంకటలక్ష్మి, మల్లం చంద్రమౌళి పాల్గొన్నారు.

# రంజాన్ వేడుకలు ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలి

### నల్గొండ డి.ఎస్.పి కె శివరాంరెడ్డి

నల్లగొండ రూరల్, మేజర్‌న్యూస్ : రంజాన్ వేడుకలు ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలని నల్గొండ డి.ఎస్.పి శివరాంరెడ్డి కోరారు జిల్లా ఎస్పీ శరత్చంద్ర పవర్ ఆదేశాల మేరకు శుక్రవారం స్థానిక వన్ టౌన్ పోలీస్ స్టేషన్ లో శాంతి సంఘం సభ్యులతో సమావేశం ఏర్పాటు చేశారు ఈ సందర్భంగా డిఎస్పీ మాట్లాడుతూ ముస్లింలందరూ రంజాన్ మాస ఉపవాస దీక్షలను ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా శాంతియుత వాతావరణంలో జరుపుకోవాలని ఏ రకమైన సమావేశాలు కానీ సామూహిక ప్రార్థనలు గాని ఏర్పాట్లకు ముందస్తుగా పోలీస్ వారి నుండి అనుమతులు తీసుకోవాలని దీని ద్వారా బందోబస్తు నిర్వహించేందుకు వ్యసులుబాటు ఉంటుందన్నారు ఈ సమావేశంలో కమిటీ సభ్యులు ముస్లిం మత పెద్దలు మాట్లాడుతూ పోలీసు వారికి ఎల్లప్పుడూ తమ సహకారం ఉంటుందని పోలీస్ వారి సూచనలను తప్పకుండా పాటిస్తామని తెలియజేశారు అనంతరం నల్గొండ వన్ టౌన్ ఇన్స్పెక్టర్ ఏమి రెడ్డి రాజశేఖర్ రెడ్డి మాట్లాడుతూ రానున్న రంజాన్ మాసం ముస్లిం సోదరులకు ఎంతో పవిత్రమైనదని అందువలన ప్రశాంతమైన వాతావరణంలో జరుపుకోవాలని ఎటువంటి అసాంఘిక కార్యక్రమాలు జరుగుతున్నట్లు సమాచారం తెలిసిన పోలీసువారికి సమాచారం ఇవ్వాలని కోరారు సమావేశంలో పాల్గొన్న వారికి సీసీ కెమెరాలు ప్రాముఖ్యతను నేరస్తులను గుర్తించడంలో సీసీ కెమెరాల ప్రాముఖ్యతను తెలియజేశారు ఈ సమావేశంలో ట్రాఫిక్ సిఐ రాజు ఎస్సైలు శంకర్ సందీప్ రెడ్డి సైదులు ముస్లిం మత పెద్దలు శాంతి కమిటీ సభ్యులు నల్గొండ పట్టణ మాజీ కౌన్సిలర్లు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు

### భారత ఆహార సంస్థతో ఆసుపత్రుల

# ఎంప్యానెల్మెంట్ కొరకు దరఖాస్తుల ఆహ్వానం



నల్లగొండ రూరల్, మేజర్‌న్యూస్ : ఉమ్మడి నల్గొండ జిల్లా లో మిల్లర్ల నుండి సిఎంఆర్ ధాన్యం సేకరిస్తూ, ఇతర రాష్ట్రాలకు సరఫరా చేస్తూ తద్వారా దేశ ఆహార భద్రత లో కీలక పాత్ర వహిస్తున్న భారత ఆహార సంస్థ ఎఫ్‌సిఐ నల్గొండ జిల్లా కార్యాలయంతో ఆసక్తి గల, అర్హులైన ఆసుపత్రుల యాజమాన్యాలు ఎంపానల్మెంట్ అయి తమ ఉద్యోగులకు సేవలు అందించేందుకు దరఖాస్తులను స్వీకరించనున్నట్లు సంస్థ నల్గొండ డివిజనల్ మేనేజర్ సువీన్ కుమార్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు ఉమ్మడి నల్గొండ జిల్లాలోని వివిధ ప్రాంతాల్లో సంస్థకు చెందిన సుమారు 150 మంది ఉద్యోగులు, వారి కుటుంబ సభ్యులు మరియు సుమారు 500 పైగా విశ్రాంత ఉద్యోగుల కుటుంబ సభ్యుల సౌకర్యార్థం ఉమ్మడి నల్గొండ జిల్లాలోని ఆసక్తి గల ఆసుపత్రుల నుండి ఎంపనెల్మెంట్ కొరకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు తెలిపారు. బిల్లుల పరిష్కారంలో, తమ సంస్థ త్వరితగతిన చెల్లింపులు జరుపుతుందనీ, ఉద్యోగులు లేదా ఆసుపత్రి యాజమాన్యం క్లెయిమ్ చేసిన వారం రోజుల్లోగా సంబంధిత బిల్లు చెల్లింపు జరుగుతుందని అన్నారు. మరిన్ని వివరాలకు సంస్థ ప్రతినిధి సతీష్ రెడ్డి (మొబైల్ నంబరు - 9492886060)ని సంప్రదించాల్సిగా కోరారు.

# కార్యకర్తకు ఏ ఆపద వచ్చినా అందుబాటులో ఉంటా

### గౌటి లక్ష్మి కుటుంబాన్ని పరామర్శించిన మాజీ డిసిసిబి చైర్మన్ గొంగిడి మహేందర్ రెడ్డి

యాదగిరిగుట్ట, మేజర్‌న్యూస్ : యాదగిరిగుట్ట మున్సిపల్ పరిధిలో ఇటీవలే మరణించినటువంటి గౌటి సదానందం భార్య గౌటి లక్ష్మి కుటుంబాన్ని పరామర్శించిన డిసిసిబి మాజీ చైర్మన్ గొంగిడి మహేందర్ రెడ్డి ఏ కార్యకర్తకు ఏ ఆపద వచ్చినా ఎల్లవేళలా అందుబాటులో ఉంటానని చెప్పారు. వారితోపాటు బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు కర్రె వెంకటయ్య, బిఆర్ఎస్ పట్టణ సెక్రెటరీ జనరల్ పాపట్ల నరహరి, పార్టీ సీనియర్ నాయకులు పాండవుల భాస్కర్ తదితరులు ఉన్నారు.

# టియూడబ్ల్యూజె నూతన కమిటీ ఎన్నిక




మోత్కూర్, మేజర్‌న్యూస్ : మోత్కూర్ మండల టి యూ డబ్ల్యూ జె ( ఐ జె యూ) నూతన కమిటీని శుక్రవారం స్థానిక గ్రంథాలయంలో యూనియన్ జిల్లా మాజీ కార్యదర్శి ,జిల్లా అక్రిడేషన్ కమిటీ సభ్యులు వెల్మినేటి జహంగీర్ ఆధ్వర్యంలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. నూతన కమిటీ గౌరవ అధ్యక్షులుగా ధబ్బేటి సోంబాబు, అధ్యక్షులుగా ఆకవరం శ్రీనివాసులు,ప్రధాన కార్యదర్శిగా మాశెట్టి వెంకన్న(సూర్య), ఉపాధ్యక్షులుగా గంట శ్రీనివాస్ రెడ్డి, సహాయ కార్యదర్శి గా బుంగపట్ల యాకయ్య,కోశాధికారి గా గుండు ప్రసాద్ లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా నూతన కమిటీ ని యూనియన్ నాయకులు శాలువలతో ఘనంగా సన్మానించారు. నూతన అధ్యక్షుడు ఆకవరం శ్రీనివాసులు మాట్లాడుతూ తనపై నమ్మకం ఉంచి అప్పగించిన బాధ్యతలు సక్రమంగా నెరవేరుస్తానని,జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి తన వంతుగా కృషి చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో యూనియన్ సీనియర్ సభ్యులు ,గౌరవ సలహాదారులు కాయితాల నర్సిరెడ్డి, ఎస్ ఎన్ చారి, జిల్లా ఎలక్ట్రానిక్ మీడియా సహాయ కార్యదర్శి కాపర్తి సైమన్, మండల కమిటీ ప్రతినిధులు ఎం డి షాకీర్,చేపూరి అనిల్ ,ధబ్బేటి రమేష్,గాదెనబోయిన నాగరాజు,వారాల నరేష్,పోచం కన్నయ్య,నర్రె సురేష్,ముషం శ్రీను,బుంగపట్ల బిల్లపాటి గోవర్ధన్ రెడ్డి,సూరారం నర్సింహా, తదితరులు పాల్గొన్నారు.

# ఇదేనా సుపరిపాలన ?

ఏలినవారి లీలలు రోజురోజుకీ వింత గొల్పుతున్నాయి. సుపరిపాలనకు తమను తామే ఓ నమూనాగా ప్రచారం చేసుకునేవాళ్లు, అవినీతి అక్రమాలకు ఆమడదూరమని ప్రకటించుకునేవాళ్లు, క్రమశిక్షణకు నిబద్ధతకు మారుపేర్లమని నీతులు బోధించేవాళ్లు ఏపాటి పనిమంతులో ఆచరణలో పదేపదే రుజువవుతున్నది. వీరి విధానాల ఫలితంగా దగాపడిన ప్రజలు తమ సమస్యలు పరిష్కరించండి మొర్రో అంటూ వీధుల్లోకొచ్చి పోరాడుతుంటే విధులు మరిచిన నేతలు వింత వింత విన్యాసాలు చేస్తూ ప్రజలను, ప్రజా ఉద్యమాలను అపహాస్యం చేస్తున్నారు. దేశవ్యాపితంగా రైతాంగం ఆకలి చావులతో, ఆత్మహత్యలతో అల్లాడుతుంటే నేతలు యోగాసనాలు వేసుకోండి అంటూ సూక్తులు వల్లిస్తున్నారు. ప్రత్యేకించి బీజేపీ పాలిత రాష్ట్రాలు రైతుల ఆగ్రహజ్వాలలతో మండుతుంటే అర్థంలేని దీక్షలు చేస్తూ నీరో చక్రవర్తులను తలపిస్తున్నారు. ప్రజా సంక్షేమాన్ని గాలికొదిలి వినోదాల్లో తేలియాడుతున్నారు.

బీజేపీ పాలనలో దళితులు, ముస్లింలే కాదు, ఇప్పుడు రైతులు కూడా దేశ రాజకీయ చదరంగంలో పావులుగా మారుతున్నారు. అటు బీజేపీ గానీ, ఇటు టీఆర్ఎస్ గానీ స్వాభిమానంతో బతికే రైతును ప్రభుత్వాల సహాయం మీద ఆధారపడే స్థితికి దిగజార్చి వ్యవసాయాన్ని సంక్షోభంలో కొనసాగిస్తున్నాయి. ఓట్లు అవసరమైనప్పుడు రుణమాఫీ లంటున్నాయి. అవసరం తీరాక ఆ ఊసే మరిచిపోతున్నాయి. అంతెందుకు మన రెండు తెలుగు రాష్ట్రాలలో కూడా అధికారం కోసం ఇద్దరు చంద్రులు రుణమాఫీలు ప్రకటించారు.

# ఘనంగా జాతీయ సైన్స్ దినోత్సవం



దేవరకొండ, మేజర్‌న్యూస్ : శుక్రవారం దేవరకొండ పట్టణంలోని తాటికోల్ రోడ్డు నందు ఎస్‌పిఆర్ రెసిడెన్షియల్ పాఠశాల లో విద్యార్థినీ, విద్యార్థులు సైన్స్ ప్రయోగాలతో విద్యార్థులు అలరించారు. డెవిల్ రూం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. పాఠశాల ప్రధానోపాధ్యాయులు చెన్నూరి లింగం మాట్లాడుతూ భారతీయ విజ్ఞాన శాస్త్రవేత్తల పరిశోధనా ప్రతిభను అంతర్జాతీయ స్థాయిలో ఇనుమడింప చేసిన వ్యక్తుల్లో సివి రామన్ అగ్రగన్యుడు భారతీయులకు నోబెల్ బహుమతి రావడం భౌతిక శాస్త్రంలో నోబెల్ అందుకున్న మొట్టమొదటి ఆసియా వాసిగా సివి రామన్ రికార్డ్ సాధించారని అన్నారు అదేవిధంగా నేటి విద్యార్థులలో ఉన్న ప్రతిభను వెలికి తీయడానికి సైన్స్ ఫెయిర్ వారి నిజజీవితంలో ఎంతగానో ఉపయోగపడుతుందన్నారు. అనంతరం విద్యార్థుల ప్రయోగాలను తిలకించి వారిని అభినందించారు కార్యక్రమంలో పాఠశాల, డైరెక్టర్ పొట్టుముత్తు మహేష్, ఉపాధ్యాయ బృందం, విద్యార్థినీ విద్యార్థులు, తల్లి దండ్రులు పాల్గొని విజయవంతం చేశారు. ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేసిన ప్రతి ఒక్కరికీ పాఠశాల తరపున ప్రధానోపాధ్యాయులు కృతజ్ఞతలు తెలియ జేశారు.

**నూతనకల్ :** మండల కేంద్రంలోని నాగార్జున ఉన్నత పాఠశాలలో జాతీయ సైన్స్ డే వేడుకలను శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు సైన్స్ ప్రయోగాత్మక పాఠవాలను స్వయంగా తయారు చేసి వాటి వివరణను, ప్రాముఖ్యతను తెలియజేశారు. జంతు ప్రపంచ ప్రదర్శన,జంతు వర్గీకరణ, మొక్కల పెరుగుదల లాభాలు, న్యూట్రన్ ఫార్ములాస్,ఆహారం ఔషధం,ఆహార ఔషధాల ప్రదర్శన, ఫ్లెమింగ్ హ్యాండ్, చంద్రయాన్-3, పర్యావరణం పరిరక్షణ,కాలుష్యం నివారణ,వివిధ రకాల సైన్స్ సూత్రాల సంబంధిత పాఠవాల ప్రదర్శనతో పాటు భారతదేశ వివిధ రాష్ట్రాల సాంప్రదాయ దుస్తుల ప్రదర్శనను ప్రదర్శించారు. ఈ ప్రదర్శన చూపరులను ఎంతగానో ఆకట్టుకుంది. అదియేగాక విద్యార్థులు అత్యంత అద్భుతంగా నిర్మించిన భూతల దీవి ప్రదర్శన అందరిని అలరించగా అది తయారు చేసిన విద్యార్థులను పాఠశాలకు విచ్చేసిన అతిథులు అభినందించారు. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ మారగాని వెంకట్ గౌడ్ మాట్లాడుతూ దేశం అన్ని విధాలుగా అభివృద్ధి చెందాలన్నా, సాంకేతిక పరంగా ప్రగతిని సాధించాలన్నా సైన్స్ అవసరం చాలా ఉందని అన్నారు. విద్యార్థులకు సైన్స్ పై అభిరుచిని, అభివృద్ధిని పెంపొందించడం కొరకే ఇలాంటి కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్లు వారు తెలిపారు. అనంతరం ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బహుమతులు ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయురాలు మారగాని విజయ లక్ష్మి, ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు గుర్రం యాదగిరి గౌడ్,బిక్కీ రామన్న, మహమ్మద్ మథిన్, దగ్గుల యశ్వంత్, రమేష్,సౌమ్య, రాజేశ్వరి, ప్రియాంక, నవ్య, మౌనిక, సునీత, ప్రియాంక,హేమలత, పావని, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.





**కోదాడ :** కిట్స్ మహిళా ఇంజనీరింగ్ కళాశాలలో ప్రముఖ భారత శాస్త్రవేత్త,



వైద్యుడు సర్ సి.వి. రామన్ కనుకొన్న "రామన్ ఎఫెక్ట్ " గౌరవార్థం శుక్రవారం జాతీయ సైన్స్ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ పెరుమాళ్ళపల్లి గాంధీ సివి రామన్ చిత్రపటానికి నివాళులర్పించి, విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగించారు. సైన్స్ మన జీవితాలపై చూపిన ప్రభావాన్ని గుర్తుచేసేందుకు ఈ నేషనల్ సైన్స్ డే జరుపుకుంటారని, 'రామన్ ఎఫెక్ట్' 1928 ఫిబ్రవరి 28వ తేదీన ఆవిష్కరణలోకి వచ్చినదని అందుకే ఈ చారిత్రాత్మక దినోత్సవాన్ని స్మరించుకునేందుకు సైన్స్ దినోత్సవంగా జరుపుకుంటారని విద్యార్థినిలకు తెలిపారు. కళాశాల డైరెక్టర్ డాక్టర్ నాగార్జున రావు మాట్లాడుతూ విద్యార్థులు సైన్స్‌ను చదవడానికి, సైన్స్ రంగం పట్ల ఆసక్తిని పెంచుకోవాలని సూచించారు. బౌతిక శాత్ర (ఫిజిక్స్) అధ్యాపకులు సంపత్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ ప్రతి సంవత్సరం ఒక్కో థీమ్‌తో జాతీయ సైన్స్ దినోత్సవం జరుపుతుంటారని, ఈ 2025వ సంవత్సరంలో "వికసిత్ భారత్ కోసం సైన్స్ మరియు ఇన్నోవేషన్‌లో గ్లోబల్ లీడర్‌షిప్ కోసం భారతీయ యువతకు సాధికారత" థీమ్‌తో ఈ జాతీయ సైన్స్ దినోత్సవం జరుపుకుంటున్నారని తెలిపారు. రామన్ ఎఫెక్ట్' లేదా 'రామన్ స్కాటరింగ్' ప్రకారం ఒక కాంతి పుంజం పారదర్శక పదార్థం గుండా వెళ్ళినప్పుడు అది చెల్లాచెదురుగా వెళ్లి ఆ పదార్థం యొక్క పరమాణు నిర్మాణం గురించి సమాచారాన్ని వెల్లడిస్తుంది అని విద్యార్థినులకు తెలిపారు. ఈ ఆవిష్కరణ సి.వి. రామన్ భౌతిక శాస్త్రంలో నోబెల్ బహుమతిని గెలుచుకోవడానికి దారితీసిందని గుర్తు చేశారు. ఈ ఆవిష్కరణ తర్వాత భారత ప్రభుత్వం సి.వి రామ న్‌ను దేశ అత్యున్నత పౌర పురస్కారం భారతరత్నతో సత్కరించిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో వివిధ విభాగాధిపతులు, అధ్యాపకులు, విద్యార్థినిలు పాల్గొన్నారు.

**చండూరు :** సైన్స్ తోనే దేశం అభివృద్ధి జరుగుతుందని, విద్యార్థులు సైన్స్ పట్ల





ఆసక్తిని పెంచుకోవాలని ట్రస్మా జిల్లా అధ్యక్షుడు, గాంధీజీ విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ కోడి శ్రీనివాసులు అన్నారు. జాతీయ సైన్స్ దినోత్సవాన్ని పురస్కరించుకొని చండూరు మున్సిపాలిటీ కేంద్రంలోని గాంధీజీ విద్యాసంస్థలలో ఏర్పాటు చేసిన సైన్స్ ఫెయిర్ కార్యక్రమంలో పాల్గొని సర్ సి.వి. రామన్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించి, సైన్స్ ఫెయిర్ కార్యక్రమాన్ని ప్రారంభించారు. విద్యార్థులు పలు విధాల సైన్స్ ప్రయోగాలను ప్రదర్శించారు. అలాగే విద్యార్థులకు క్విజ్ పోటీలను నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ కోడి శ్రీనివాసులు మాట్లాడుతూ విద్యార్థుల్లో దాగి ఉన్న నైపుణ్యాన్ని వెలికి తీసేందుకు సైన్స్ ఫెయిర్ ఎంతగానో ఉపయోగపడతుందని అన్నారు. ఆధునిక భారతీయ విజ్ఞాన శాస్త్రవేత్తల పరిశోధనా, ప్రతిభను అంతర్జాతీయ స్థాయిలో ఇనుమడింప చేసిన వ్యక్తుల్లో సర్ సివి రామన్ అగ్రగణ్యుడని అన్నారు. రామన్ ఎఫెక్ట్ గౌరవార్థం ఫిబ్రవరి 28వ తేదీన భారతదేశ మొత్తం జాతీయ సైన్స్ దినోత్సవం జరుపుకుంటుందని తెలిపారు. 1930వ సంవత్సరంలో నోబెల్ బహుమతి అందుకున్న మొట్టమొదటి భారతీయ శాస్త్రవేత్త సర్ సివి రామన్ అని, ఆయన సైన్స్ కు చేసిన సేవలను దృష్టిలో ఉంచుకొని 1954 సంవత్సరంలో భారత ప్రభుత్వం భారతరత్న అవార్డు ఇచ్చి ఘనంగా సత్కరించిందని తెలిపారు. తదనంతరం సైన్స్ ప్రయోగాలు ప్రదర్శించిన విద్యార్థులకు, క్విజ్ పోటీలో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు అందజేసి అభినందించారు. ఈ కార్యక్రమంలో గాంధీజీ విద్యాసంస్థల డైరెక్టర్ సరికొండ వెంకన్న, ప్రిన్సిపల్స్ సత్యనారాయణమూర్తి, పులిపాటి రాధిక, కందుల కృష్ణయ్య, ఉపాధ్యాయులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

**చౌటుప్పల్ :** భారత్ గడ్డపైనే చదువుకుని, దేశ శక్తిసామర్థ్యాలను ప్రపంచానికి



చాటి చెప్పిన గొప్ప మేధావి చంద్రశేఖర వెంకటరమణ అని లింగోజిగూడెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు కూరెళ్ళ శ్రీనివాస్ కొనియాడారు. శుక్రవారం పురపాలక పరిధిలోని లింగోజిగూడెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణంలో 39వ జాతీయ విజ్ఞానశాస్త్ర దినోత్సవం సందర్భంగా చంద్రశేఖర వెంకట రామన్ చిత్రపటానికి పూలమాల సమర్పించి ఘనంగా నివాళులర్పించారు. సైన్స్ దినోత్సవాన్ని పురస్కరించుకొని ఆ పాఠశాల అధ్యాపకులు అరుణ, మాధవ రెడ్డి సమక్షంలో విద్యార్థులు పలు విజ్ఞాన,వైజ్ఞానిక ప్రయోగ ప్రదర్శనలతో ఆకట్టుకున్నారు. ఇట్టి ప్రదర్శనలను ప్రధానోపాధ్యాయులు కూరెళ్ల శ్రీనివాస్ తిలకించి విద్యార్థులను అభినందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... విక్షిత్ భారత్ కోసం సైన్స్ ఇన్నోవేషన్‌లో ప్రపంచ నాయకత్వం కోసం భారతీయ యువతకు సాధికారత కల్పించడం' అనే థీమ్‌తో జాతీయ సైన్స్ దినోత్సవాన్ని ఈ సంవత్సరం జరిపినట్లు తెలిపారు. రామన్ ఎఫెక్ట్' ఆవిష్కరణ జ్ఞాపకార్థం ప్రతి సంవత్సరం ఫిబ్రవరి 28న జరుపుచున్నట్లు అన్నారు. మేరకు పారదర్శకంగా ఉన్న ఘన, ద్రవ, వాయు పదార్థాల గుండా కాంతి ప్రసరించినప్పుడు అది తన స్వభావాన్ని మార్చుకుంటుందని 'రామన్ ఎఫెక్ట్' ద్వారా,ఆయన కనుగొన్న ఈ 'రామన్ ఎఫెక్ట్'.. ఫోటాన్ కణాల ఫ్లెక్సిబుల్ డిస్ట్రిబ్యూషన్? గురించి వివరిస్తుందని విద్యార్థులకు వివరించారు. భౌతికశాస్త్రంలో రామన్ చేసిన విశేష కృషికి 1930లో ఆయనకు నోబెల్ బహుమతి కూడా లభించిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు విజయలక్ష్మి పురుషోత్తమ చారి, రమేష్ రెడ్డి,బండి అనిల్ కుమార్ రెడ్డి, మహేష్ పాల్గొన్నారు.

# మహా మంచిమాట

కులం అడ్డుగోడలు - మతం నిలువు గోడలు మనిషి జీవితాన్ని ఛిద్రం చేస్తున్న సమాజం మనది. తమ కులానికి చెందని వారిని, తమ మతం కానివారిని ప్రేమించినందుకు, పెండ్లాడినందుకు సొంత బిడ్డల్ని సైతం నిర్దాక్షిణ్యంగా నరికి చంపుతున్న దుస్థితి. ఈ నేపథ్యంలో బుధవారంనాడు సర్వోన్నత న్యాయస్థానం కుల, మతాంతర వివాహాలపై వెలువరించిన అభిప్రాయం అక్షరాలా అనుసరణీయం. ''కులాంతర, మతాంతర వివాహాలకు వ్యతిరేకం కాదు. అలాంటి వివాహాలవల్ల 'సమాజవాదం' బలపడుతుంది. హిందూ-ముస్లిమ్ వివాహాలు కూడా ఆమోదయోగ్యమే. చట్టప్రకారం ఒకరినొకరు పెండ్లాడితే సమస్య ఏముంటుంది. కులాల అంతరాలు కూడా తొలగిపోతే మంచిదే. ఉన్నత కులాలు, నిమ్న కులాలుగా చెప్పుకుంటున్నవాళ్లు పెండ్లిండ్లు చేసుకుంటే మరింత మేలు" అని జస్టిస్ అరుణ్ మిశ్రా, జస్టిస్ ఎం.ఆర్.షాలతో కూడిన ధర్మాసనం వ్యాఖ్యానించింది. ఛత్తీస్‌ఘడ్‌కు చెందిన హిందూ యువతిని ముస్లిం యువకుడు హిందూ మతంలోకి మారి పెండ్లి చేసుకోవడాన్ని వ్యతిరేకిస్తూ ఆమె తండ్రి హైకోర్టును ఆశ్రయించగా, హైకోర్టు ఆ ఇద్దరూ కలిసి జీవించవచ్చునని తీర్పునిచ్చింది. హైకోర్టు తీర్పును సవాల్ చేస్తూ అమ్మాయి తండ్రి సుప్రీం కోర్టును ఆశ్రయించగా ఈ కేసును విచారించేందుకు ధర్మాసనం అంగీకరించలేదు. ఈ కేసు విచారణ జరపబోమని స్పష్టం చేస్తూ ''ఆమె ప్రయోజనాలు కాపాడాలని తాము కోరుకుంటున్నామని, ఆ యువతిని బాగా చూసుకోవాలని, నమ్మకమైన భర్తగానేకాక గొప్ప ప్రేమికునిగా మసలుకోవాలని" కోర్టు అతనికి సూచించింది.

భారత రాజ్యాంగం, చట్టం ఏనాడూ కుల, మత వివక్షలను అంగీకరించలేదు. వ్యక్తులు ఏ మతం నుంచి ఏ మతంలోకైనా మారే స్వేచ్ఛను, అలాగే ఏ మతం, కులంవారినైనా వివాహమాడే అవకాశాన్ని కల్పించింది. ఇందుకు వ్యతిరేకంగా నిర్ణయాలు తీసుకునేవారిని శిక్షించేందుకు కఠిన చట్టాలు కూడా తయారు చేసింది. అయితే చట్టం కన్నా విశ్వాసం ముఖ్యమని భావించేవాళ్లు, రాజ్యాంగం కన్నా మనుధర్మం ఉత్తమమని నమ్మేవాళ్లూ మాత్రం చట్టాలను చట్టుబండలు చేసి మానవత్వాన్ని మంటగలుపుతున్నారు. మత విశ్వాసం, కులహౌదా చుట్టూ అల్లబడిన మాయ (మిత్)కు లోనై, 'స్థాయి' (స్టేటస్)కు బందీలై తమ కులం కలుషితం కాకుండా, మతం మలినం కాకుండా కాపాడుకోవాలన్న 'అహం'తో ఆలోచనలు కమ్మేయగా తమవేలితో తమ కండ్లనే పొడుచుకుంటున్నారు.

మానవత్వం ఉన్న తల్లిదండ్రులు, తోబుట్టువులు ఎవరైనా తాము అల్లారుముద్దుగా కనిపెంచుకున్న తమ రక్తం పంచుకు పుట్టిన వాళ్ళు పచ్చగా పది కాలాల పాటు బతకాలనుకుంటారు. అందుకు ఎంతో శ్రమిస్తారు. అయితే వివాహం విషయంలోకి వచ్చేసరికి తమ ఆచారాలను పాటించని తమ పిల్లల ఎడల హంతకులుగా మారిపోతారు. తమ పిల్లలను వివాహమాడే వ్యక్తులకు అన్ని అర్హతలు ఉన్నప్పటికీ, వారి దాంపత్య జీవితం సాఫీగా, సుఖవంతంగా సాగిపోతుందన్న నమ్మకమున్నప్పటికీ కేవలం కులం, మతం కారణంగా వారి వివాహాన్ని అడ్డుకుంటారు, వారిని అంతమొందించే దుస్థితికైనా దిగజారుతారు. దిగజారుతున్నారు కూడా. మన దగ్గర ప్రణరు ఉదంతం నుంచి, కేరళకు చెందిన హరియా ఇప్పుడు ఈ యువతి వరకూ ఇలాంటి ఉదంతాలు.

సూర్య



# ఆండాళ్ అమ్మవారి ఊంజల్ సేవా ఉత్సవం



యాదగిరి కొండ, మేజర్‌న్యూస్ : ప్రముఖ పుణ్యక్షేత్రంలో యాదాద్రి శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి దేవస్థానం శుక్రవారం ఆలయంలో నిత్య పూజలతో పాటు, సాంప్రదాయ పర్వాలు నిర్వహించారు. గర్భాలయంలో స్వయంభులకు ఆస్థాన పరంగా పూజించిన, తదుపరి సాయంత్రం వేళ ఆండాళ్ అమ్మవారి ప్రత్యేక అలంకరణలతో తీర్చిదిద్ది ఉంజల్ సేవా ఉత్సవాన్ని చేపట్టారు. ముత్యాల పల్లకి పై అలంకృత అయిన అమ్మవారిని ఆరాధిస్తూ పూజారులు హారతి నివేదించారు. ఆస్థాన విద్వాం సులు సన్నాయి రాగాలు డోలు వాయిద్యాలు మేళతాళాలతో సంకీర్తనలు పలికించి అమ్మవారికి నివేదన సమర్పించారు. ప్రధాన ఆలయంలో శుక్రవారం పురస్కరిం చుకొని ఆండాళ్ అమ్మవారి ఉంజల్ సేవ మహోత్సవం ఆలయ అర్చకులు నిర్వహించారు.

# శివాలయంలో మహాశివరాత్రి ఉత్సవాలు ముగిసాయి



యాదగిరి కొండ, మేజర్‌న్యూస్ : యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మీనరసింహస్వామి వారి దేవస్థానం అనుబంధం అలయమైన పర్వత వర్ధిని సమేత రామలింగేశ్వర స్వామి ఆలయంలో మహాశివరాత్రి ఉత్సవాలు ముగిశాయి. ఉదయం నిత్య హోవనలు,శివ పంచాక్షరీ జపలు, నందీశ్వర పారాయణలు, పంచసూక్త పఠనలు,మూలమంత్ర జప లు వివిధ పారాయణలు చేసి మహపూర్ణాహుతి, త్రిశూల తీర్థ కార్యక్రమం ఆలయ అర్చకులు నిర్వహించారు.రాత్రి డోలోత్సవం నిర్వహించి మహాశివరాత్రి ఉత్సవాలకు యజ్ఞ బ్రహ్మ ఆధ్వర్యంలో ఆలయ సిద్ధాంతి, ప్రధానా ర్చకులు, అర్చకులు, పారాయనీకులు పురోహితులు అత్యంత వైభవంగా నిర్వహించి పరిసమాప్తి గావింప బడినది. ఈ కార్యక్రమంలో ఆలయ అనువంశిక ధర్మకర్త బి.నరసింహమూర్తి, ఆల య ఈవో ఏ.భాస్కరరావు, ఉప కార్యనిర్వాహణాధికారి, కార్యనిర్వాహణా ధికారులు ఆలయ సిబ్బంది, భక్తులు పాల్గొన్నారు.

# దేవాలయంలో గోమాతకు గోపూజా కార్యక్రమం

హుజూర్‌నగర్‌రూరల్, మేజర్‌న్యూస్ ః మండల పరిధిలోని బూరుగడ్డ గ్రామంలో గల శ్రీఆదివరాహ లక్ష్మీనరసింహ వేణుగోపాలస్వామి దేవాలయంలో ఆలయ అర్చకులు గోమాతకు గోపూజ కార్యక్రమాన్ని శుక్రవారం ఘనంగా నిర్వహించారు. శ్రీగోదా వేణుగోపాల భజన భక్త బృందం వారిచే అత్యంత వైభవంగా భజన కార్యక్రమం జరిగింది. కార్యక్రమంలో ఆలయ చైర్మన్ యరగాని గురవయ్య, ధర్మకర్తలు అంజయ్య, హరీష్‌కుమార్, కవిత, నరసింహ రావు, కృష్ణప్రసాద్, హనుమంతరావు, ఆలయఈవో లక్ష్మణ్‌రావు, అర్చకులు హరీష్‌చార్యులు, చొంటి పద్మ, ఆలయ సిబ్బంది, భక్తులు పాల్గొన్నారు.



# రైతుల పట్ల రాష్ట్ర ప్రభుత్వం చిత్తశుద్ధితో వ్యవహరించాలి



హుజూర్‌నగర్‌రూరల్, మేజర్‌న్యూస్ ః రైతుల పట్లరాష్ట్ర ప్రభుత్వం చిత్తశుద్ధితో వ్యవహరించాలని రైతు సంఘం జిల్లా అధ్యక్షులు కంబాల శ్రీనివాస్ అన్నారు. శుక్రవారం స్థానిక సిపిఐ కార్యాలయంలో జరిగిన ఆ సంఘం ముఖ్య నాయకుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ బిఆర్ఎస్ ప్రభుత్వం మభ్య మాటలతో రైతులను పక్కదోవ పట్టించడంతో కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ఎన్నుకున్నా రన్నారు. మిర్చి రైతులకు మద్దతు ధర, రైతుల రుణమాఫీ, సన్నకం ధాన్యానికి బోనస్, రైతు భరోసా విషయంలో పలువురు రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు. రైతులందరికి న్యాయం చేసేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో సిపిఐ పట్టణ కార్యదర్శి గుండు వెంకటేశ్వర్లు,ఏఐటియూసి జిల్లా అధ్యక్షుడు జడ శ్రీనివాస్, యల్లావుల రమేష్, జడ వెంకన్న,జక్కుల రమేష్,సుందరి పద్మ, జక్కుల శ్రీనివాస్, యల్లావుల ఉమా,చెన్నబోయిన సైదులు, చక్రాల స్టాలిన్, సురేందర్, కుడితొట్టి స్వామి పాల్గొన్నారు.

# కొనసాగుతున్న మహాశివరాత్రి జాతర ఉత్సవాలు

## - కన్నుల పండుగగా స్వామివారి రథోత్సవము



మేళ్లచెర్వు, మేజర్‌న్యూస్ ః మండల కేంద్రంలో వేంసిచేసియున్న శ్రీ ఇష్టకామేశ్వరీ సమేత శ్రీ స్వయంభు శంభులింగేశ్వరస్వామి దేవాలయం నందు మహాశివరాత్రి జాతర ఉత్సవాలు శుక్రవారం మూడవరోజుకు చేరుకున్నాయి.ఉత్సవాలలో భాగంగా స్వామివారి రథోత్సవ కార్యక్రమాన్ని పుర వీధుల గుండా ఊరేగించారు.స్వామివారిని దర్శించుకునేందుకు భక్తులు తరలిస్తున్నారు. ఉత్సవాలలో భాగంగా ఎద్దుల పందేల పోటీలు కొనసాగుతున్నాయి. ఎద్దుల పందేముల పోటీలను చూసేందుకు తెలుగు రాష్ట్రాల నుండి రైతులు, ప్రజలు తరలివస్తున్నారు.కార్యక్రమంలో ఆలయ చైర్మన్ శాగంరెడ్డి శంభిరెడ్డి, ఆలయ కమిటీ సభ్యులు,ఈవో గుజ్జుల కొండారెడ్డి,అధికారులు, భక్తులు పాల్గొన్నారు.

# మంచినీటి ప్యాకెట్ల పంపిణీ

మేళ్లచెర్వు,మేజర్‌న్యూస్ః మండల కేంద్రంలో వేంచేసియున్న శ్రీ ఇష్టకామేశ్వరీ సమేత స్వయంభు శంభులింగేశ్వర స్వామి దేవాలయం నందు కొన సాగుతున్న మహాశివరాత్రి జాతర సందర్భంగా లారీ డ్రైవర్ల యూనియన్ వ్యవస్థాపక అధ్యక్షులు యెలేటి వాసు, రాష్ట్ర లారీ డ్రైవర్ల యూనియన్ ఇంచార్జి పులి ఉపేందర్ ఆదేశాల మేరకు మండల ఇంచార్జి వెల్లుట్ల శేషు పోలీసులచే కలసి శుక్రవారం భక్తులకు మంచినీటి ప్యాకెట్లను పంపిణీ చేశారు. కార్యక్రమంలో తుపాకుల సాయి,ఖాజా, ముత్యాల నాగరాజు,శేషం,ఇస్రాయేల్,మందడి సత్య నారాయణరెడ్డి, శేషం ప్రసాద్, కారింగుల నర్సింహారావు,కీర్తి శ్రీను,బత్తిన గోపి పాల్గొన్నారు.



## కీతవారిగూడెం గ్రామాన్ని మండలంగా ఏర్పాటు చేయాలని

# అఖిలపక్ష సమావేశం



గరిడేపల్లి, మేజర్‌న్యూస్ ః మండలంలోని కీతవారిగూడెం గ్రామాన్ని మండలంగా ఏర్పాటు చేయాలని కోరుతూ శుక్రవారం అఖిలపక్ష సమావేశాన్ని ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సందర్భంగా మండల కాంగ్రెస్ మైనార్టీ అధ్యక్షులు షేక్ చాంద్‌మియా మాట్లాడుతూ కీతవారిగూడెం మండలంగా ఏర్పాటు చేసేందుకు అన్ని గ్రామాలకు అనుకూలంగా ఉంటుందన్నారు. ఈ విషయాన్ని రాష్ట్ర నీటిపారుదల, పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి తెలియజేసేందుకు మార్చి 6వ తేదీన గ్రామంలోని శ్రీ సత్యసాయి కళ్యాణ మండపంలో అఖిలపక్ష సమావేశం ఏర్పాటుకు తీర్మానం చేసినట్లు ఆయన తెలిపారు. సమావేశానికి మండల అఖిలపక్ష నాయకులు హజరవుతారని తెలిపారు. సమావేశంలో కీత సోమయ్య,నర్సింగ్ వెంకటేశ్వర్లు, తుమ్మల సైదులు, పొలంపల్లి ఆనంద్‌బాబు, నర్సింగ్ అంజయ్య, నర్సింగ్ నాగసైదులు,బాదె నర్సయ్య, బొల్లేపల్లి సైదులు, శ్రీను,కొమర్రాజు నాగయ్య,బండారు సైదులు, భిక్షం, అంజయ్య,సాయి పాల్గొన్నారు.

# చండూరు మార్కండేశ్వర జాతర కరపత్రాలు విడుదల



చండూర్, మేజర్‌న్యూస్ : ఈనెల మార్చి 4 నుండి 9వ తేదీ వరకు చండూరు జాతర ఉత్సవాల నియమాలను దేవస్థాన కమిటీ ఇందుకు సంబంధించిన కరపత్రాలను శుక్రవారం శ్రీ మార్కండేశ్వర స్వామి దేవాలయంలో జరిగిన సమావేశంలో విడుదల చేశారు. మార్చి 4 మంగళవారం రోజున శ్రీ పార్వతీ పరమేశ్వరుల కళ్యాణం, 6న గాయత్రి యజ్ఞం, 7న విమాన రథోత్సవం, 8న అగ్నిగుండాలు, 9న శ్రీ భూ,నీళా సమేత శ్రీ వేంకటేశ్వర స్వామి కళ్యాణ మహోత్సవంతో ఉత్సవాలు ముగియనున్నాయి. దేవాలయ చైర్మన్ శ్రీ రావిరాల నగేష్ ఆధ్వర్యంలో నిర్వహించిన సమావేశంలో కోమటి వీరేశం, గుర్రం బిక్షమయ్య, పులిపాటి ప్రసన్న, గుంటి వెంకటేశం, గంజి శ్రీనివాసులు, చిట్టిప్రోలు వెంకటేశం, చెరుపల్లి వెంకటేశం, చెరుపల్లి అంజయ్య, రావిరాల నగేష్ (బోర్ వెల్స్), కోడి వెంకన్న, కోడి శ్రీనివాసులు, రాపోలు వెంకటేశం జూలూరు వెంకటేశం, తిరందాసు శ్రీనివాసులు, దుస్స గణేష్, సంగెపు మల్లేష్, రాపోలు ప్రభాకర్, గుంటి యాదగిరి, గంజి గంగాధర్, అశోక్, కలిమికొండ కిరణ్, చిలుకూరి మణికుమార్, బొల్ల శ్రీకాంత్, తిరందాసు భాస్కర్, గంజి భిక్షం, చెరుపల్లి సాయి, ఏలే శ్రీనివాసులు, ఆలయ పూజారులు గుర్రం సత్యనారాయణ, చెరుపల్లి వెంకటేశం తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా జాతీయ సైన్స్ దినోత్సవం

తుర్కపల్లి, మేజర్‌న్యూస్ : తుర్కపల్లి మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శుక్రవారం జాతీయ సైన్స్ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు .ఈ సందర్భంగా విద్యార్థులు తయారు చేసిన విజ్ఞాన శాస్త్ర కృత్యాలను ప్రదర్శించారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయుడు రాంపల్లి శ్రీనివాస్ మాట్లాడుతూ శాస్త్రవేత్తలు అందించిన విజ్ఞానాన్ని మానవ ప్రగతికి ఉపయోగించుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.